# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి






ప్రేమ విఫలమై క్రిమిసంహార మందు

## తాగి యువకుడు ఆత్మహత్య

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని రామకృష్ణాపూర్ (ఇప్పల్లపల్లి) గ్రామానికి చెందిన పోలు సురేష్ (28) క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఆదివారం సాయంత్రం సురేష్ పురుగుల మందు తాగగా, గమనించిన కుటుంబ సభ్యులు అతన్ని మంథని,అక్కడి నుంచి పెదపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ సోమవారం పరిస్థితి విషమించి మృతి చెందాడు.ఉద్యోగం రాక,ప్రేమ విఫలమైన ఆత్మహత్య చేసుకున్నట్లు తండ్రి పోలు బుచ్చి రామయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ముత్తారం ఎస్సై ఎన్.రవిక మార్ తెలిపారు.

## పెట్రోల్ ధరలపై యూత్ కాంగ్రెస్ నిరసన

### ఆటోకు తాడు కట్టి లాగిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**ప్రజాపక్షం/కరీంనగర్:** ఎన్‌డిఎ ప్రభుత్వ పాలనలో రోజురోజుకీ పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలకు నిరసనగా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం కరీంనగర్ ఇందిరా చౌక్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డా. మేడిపల్లి సత్యం, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నేతలు ఆటో రిక్షాకు తాడు కట్టి లాగుతూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు.
బిజెపిప్రభుత్వ విధానాల వల్ల పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగి సామాన్యుడి బతుకు భారమైందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, కేంద్రంలోని ఎన్.డి.ఎ నేతృత్వంలోని నరేంద్ర మోదీ సర్కార్ నెల రోజుల్లోనే నాలుగు సార్లు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి సామాన్యుల ను మానసిక క్షోభకు గురి చేస్తున్నారు, బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, దీంతో పేద, మధ్యతరగతి ప్ర జలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, గత యూపీఏ హ యాంలో బ్యారెల్ ధర ఇంతకంటే ఎక్కువగా ఉన్నప్పటికీ సామాన్యులకు ఆర్థిక భారం పడకుండా పేద సామాన్యులకు అందించిన చరిత్ర ఉందన్నారు. నేడు అసమర్థ బిజెపి ప్రభుత్వ పాలనలో రూపాయి విలువ పతనానికి చేరి దానివల్ల పెట్రోల్ డీజిల్ ధరలను పెంచి సామాన్యులపై ఆర్థిక భారాన్ని మోపుతున్నారని ఇప్పటికైనా పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని లేనిపక్షంలో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ నాయకత్వంలో, రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఫహద్, అసెంబ్లీ అధ్యక్షుడు పంజాల కృపా సాగర్, కార్పొరేషన్ అధ్యక్షుడు ఉప్పరి విశాల్, కార్పొరేటర్లు వరాల నరసింగం, పడాల శ్రీజ అజయ్, గుమ్మడి రాజకుమార్, పర్వతం మల్లేశం, నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పులి ఆంజనేయులు గౌడ్, రజిత రెడ్డి, కుంభాల రాజ్ కుమార్, అబ్దుల్ రెహమాన్, ఆశిష్ గౌడ్, ఆమేర్, పెంట శేఖర్, ఎట్టం వేణు, తదితరులు పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట సాగుతో భూసారం పెంపు

రైతులకు జీలుగ విత్తనాలు పంపిణీ

ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యుడు చింతకుంట విజయరమణ రావు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ సింగిల్ విండో కార్యక్రమంలో సోమవారం ప్రభుత్వం రైతులకు 50 శాతం రాయితీపై జానుము, జీలుగ విత్తనాలను తెలంగాణ ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యుడు చింతకుంట విజయరమణ రావు స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు.కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు సింగిల్ విండో చైర్మన్ అధికారులు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు కి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పంట భూముల సారాన్ని పెంచేందుకు సేంద్రియ ఎరువుల వినియోగమే మేలు అని, ఇందుకోసమే తమ ప్రభుత్వం రైతులకు జీలుగ విత్తనాలను 50శాతం రాయితీపై అందిస్తోందని అలాగే విత్తనాలు నాటి ఏపుగా పెరిగిన పైరును భూమిలో కలియదు దున్నితే భూసారం పెరుగుతుందన్నారు. రైతులు సేంద్రియ ఎరువుల వినియోగంపై దృష్టి సారించాలని సూచించారు. రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని కోరారు. సేంద్రియ ఎరువుల వాడకంతో పెట్టుబడి తగ్గి దిగుబడి ఎక్కువగా రావడం వల్ల రైతులు ఎక్కువ లాభాలు పొంద వచ్చని పేర్కొన్నారు. వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు పాటించి సాగులో యాజమాన్య పద్ధతులను పాటించాలన్నారు. రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పెద్దపల్లి రైతుల ధాన్యంలో కోతలు పెట్టి నట్టేట ముంచిన వారే ఈరోజు నీతులు పలుకుతున్నారని విమర్శించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వారి ధాన్యం కొనుగోలు క్వింటలకు 10 నుండి 15 కిలోల వరకు కోతలు విధించి వారి నడ్డి విరిచిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వనీదేనని అన్నారు.ప్రజాప్రభుత్వంలో రైతులు పండించిన ధాన్యం కొనుగోలు విషయంలో కటింగ్ లేకుండా అన్నదాతలకు అండగా ఉంటున్నాము అని అన్నారు. తడిసిన రంగు మారిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని అన్నారు. రైతులు ఎవ్వరూ వరి కొయ్యలను కాల్చకూడదని కోరారు.వరి కొయ్యలను కాల్చడం ద్వారా భూసారం తగ్గిపోతుందని మరియు అగ్ని ప్రమాదాలకు గురవ్వడం జరుగుతుందని దానిని మానుకోవాలని రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ ,మున్సిపల్ చైర్మన్ రాధా కృష్ణ,మార్కెట్ కమిటీ చైర్మన్ మినిపాల ప్రకాష్ రావు, డైరెక్టర్లు, కౌన్సిలర్లు, వ్యవసాయ శాఖ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# యుపిహెచ్‌సి తరలించొద్దు.. ప్రజల విజ్ఞప్తి

తరలింపుపై పట్టణ ప్రజల ఆందోళన

ప్రస్తుత స్థలంలోనే కొనసాగించాలని డిమాండ్

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** మెట్‌పల్లి పట్టణంలోని సాయిరాం కాలనీలో కొనసాగుతున్న యూపీహెచ్‌సీ (పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం)ను అర్బన్ కాలనికి తరలించే ప్రతిపాదనపై పట్టణ ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాంతానికి కేంద్రాన్ని తరలించడం వల్ల ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో లేకుండా పోతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రైవేటు దూరం.. ప్రాథమిక ఆరోగ్య ఆసుపత్రి అందుబాటులో :** పట్టణంలోని అనేక ప్రైవేటు ఆసుపత్రులు కూడా పట్టణ శివార్ల వైపు వెళ్లిపోతున్న నేపథ్యంలో,సామాన్య ప్రజలకు సాయిరాం కాలనీలోని




యూపీహెచ్‌సీ ఎంతో ఉపయుక్తంగా మారిందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటి కే ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన సౌకర్యాలు లేక ప్రజలు ఇ బ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ఈ కేంద్రంలో అందుతున్న ఉచిత రక్త పరీక్షలు, ఉచిత వైద్య సేవలను ప్రజలు విస్తృతంగా వినియోగించుకుంటున్నారని తెలిపారు.

**పట్టణ జనాభాలో సగం మందికి పైగా అందుబాటులో :** సాయిరాం నగర్, చైతన్య నగర్, బీడీ కాలనీ, హనుమాన్ నగర్, రెడ్డి కాలనీ, ఇందిరానగర్, గంజువాడకట్టు తదితర ప్రాంతాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ ఆరోగ్య కేంద్రంపై ఆధారపడుతున్నారని పేర్కొన్నారు. పట్టణ జనాభాలో సగం మందికి పైగా ఈ కేంద్ర సేవలను వినియోగిస్తున్నట్లు తెలిపారు.

**వృద్ధులకు, బాలింతలకు, మహిళలకు అందుబాటులో :** ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, బాలింతలు, షుగర్ తదితర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు ఈ కేంద్రం ఎంతో ఉపయోగకరంగా, అందుబాటులో ఉందన్నారు. ప్రతి బుధవారం, శనివారం చిన్నారులకు నిర్వహించే టీకా కార్యక్రమాల కోసం బాలింతలు చిన్నారులతో కలిసి ఈ కేంద్రానికి వస్తుంటారని తెలిపారు. ఇప్పుడు కేంద్రాన్ని దూర ప్రాంతానికి తరలిస్తే మహిళలు, వృద్ధులు, చిన్నారులతో వచ్చే తల్లులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

**అదనపు ప్రయాణ భారం :** అదనపు ప్రయాణ భారం వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం పడే అవకాశముందని ప్రజలు పేర్కొన్నారు. కావున అధికారులు, ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ, ప్రతిపక్ష నాయకులు స్పందించి ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని యూపీహెచ్‌సీని ప్రస్తుత స్థలంలోనే కొనసాగించాలని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## యుపిహెచ్‌సి తరలింపును నిలిపివేయాలని వినతి

**ప్రజాపక్షం /మెట్‌పల్లి:** మెట్‌పల్లి పట్టణం లోని సాయిరాం కాలనీ నాలుగో వార్డు ప్రజల ఆధ్వర్యంలో ఆర్‌డిఒ కార్యాలయంలో యుపిహెచ్‌సిపట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అర్బన్ కాలనీకి తరలించవద్దని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు ఒంటెల మధు మాట్లాడుతూ, నాలుగో వార్డులో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా పేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు ఎంతో ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు.నాలుగో వార్డు మాత్రమే కాకుండా సమీప వార్డుల ప్రజలు కూడా ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని అన్నారు. ప్రస్తుతం కేంద్రాన్ని అర్బన్ కాలనీకి తరలిస్తే పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందుబాటులో లేక ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.పట్టణ నడిబొడ్డున ప్రజలకు సౌకర్యవంతంగా ఉన్న ఈ ఆరోగ్య కేంద్రాన్ని యథాతథంగా కొనసాగించాలని కోరుతూ ఆర్‌డిఒ గారు అందుబాటులో లేకపోవడంతో కార్యాలయ అధికారులకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రంగు సంపత్ గౌడ్, గంగారెడ్డి, కిరణ్, రమేష్,మోహన్,జాదల్ కమల,మౌనిక,లక్ష్మి ,రంగుఇందు,హర్ష, నాగమ్మ,తదితరకాలనీవాసులుపాల్గొన్నారు .

## జన్మదిన సందర్భంగా రైతుకు ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** గొర్రెపల్లి గ్రామానికి చెందిన ఎన్నారై గెల్లే మల్లేష్ యాదవ్ జన్మదినం సందర్భంగా వేంపల్లి గ్రామం కు చెందిన మహిళ రైతుకు ఆర్థిక సాయం సోమవారం అందించారు. రైతు సహాయ పడాలని ఉద్దేశంతో జన్మదిన సందర్భంగా గ్రామానికి చెందిన మహిళ రైతు అంజమ్మకు పంట పెట్టుబడి సాయం కింద ఐదు వేల రూపాయల నగదును మాజీ సర్పంచ్ బిట్ల సరోజన చేతుల మీదుగా సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దానవేణి రాజశేఖర్ యాదవ్, శ్రీనివాస్ ,నరసయ్య ,సంజీవ్ పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉమెన్స్ వీక్స్ కార్యక్రమాలు



**ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో సోమవారం ఉమెన్స్ వీక్స్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు పిహెచ్‌సి కేంద్రాల్లో రక్త పరీక్షలు నిర్వహించి, పోషకాహారం ప్రాముఖ్యత, రక్తహీనత నివారణపై అవగాహన కల్పించారు. అలాగే పోషణ ప్రతిజ్ఞ చేయించి, స్థానికంగా లభించే ఆహార పదార్థాలతో వంటల ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శోభారాణి, పిహెచ్‌ఎన్‌ఒ హేమలత, అంగన్వాడీ టీచర్లు కాట భాగ్య, ఇందిరా ,ప్రమీల,రాజ కళ,రమాదేవి, మంజుల, రాధా,ఎఎన్‌ఎంలు,ఆశా కార్యకర్తలు,గర్భిణీలు ,తల్లులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజగౌడ్

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్:** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజ గౌడ్ అదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ మాట్లాడుతూపలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 76 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

# వివో సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం /పెగడపల్లి :** తెలంగాణ ప్రజా ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి, ఆర్థిక స్వాలంబనకు పెద్దపీట వేస్తోందని పెగడపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ అన్నారు.మండలంలోని ల్యాగలమర్రి గ్రామంలో సోమవారం ఐకెపి మహిళా వివో సంఘ భవన నిర్మాణానికి స్థానిక సర్పంచ్ ఎల్కటూరి రవి తోకలిసి ఆయన భూమి పూజ చేసి,శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళా సంఘాల బలోపేతానికి విశేష కృషి చేస్తోందన్నారు. ఇందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారికంగా ఆన్‌లైన్ ద్వారా వివో సంఘ భవనాల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవ,ప్రతిపాదనల మేరకు పెగడపల్లి మండలంలోని 23 గ్రామాలకు గాను రికార్డు స్థాయిలో 33 వివో సంఘ భవనాల నిర్మాణాలు మంజూరయ్యాయని ఆయన స్పష్టం చేశారు. ఇందుకోసం మండల వ్యాప్తంగా దాదాపు 3 కోట్ల 30 లక్షల రూపాయల నిధులను కేటాయించినట్లు వెల్లడించారు. ప్రభుత్వం కేటాయించిన నిధులతో అన్ని గ్రామాల్లో వివో సంఘ భవనాల నిర్మాణాలను నాణ్యతా ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పుప్పాల అంజి, వివో సంఘం అధ్యక్షురాలు రాణి, పంచాయతీ కార్యదర్శి శంకర్, సిఎ దేవారం, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కల్లేపల్లి రాజు,ముఖ్య నాయకులు పాపిరెడ్డి,కోల రాజయ్య,ఐకెపిసిసిలు, మహిళా సంఘాల ప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారింది

### మున్సిపల్ అధికారులకు వినతి పత్రం అందించిన నేతలు



**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ నగరంలోని డంప్ యార్డ్ తో కొన్ని సంవత్సరాలుగా ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని, సమీప కాలనీల ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిందని, వెంటనే డంప్ యార్డును అక్కడి నుండి తరలించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ సిపిఐ,సిపిఎం, బిఆర్ఎస్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీల నేతలు కసిరెడ్డి సురేందర్ రెడ్డి, గుడి కందుల సత్యం, జంగిలి ఐలందర్ యాదవ్, జిందం ప్రసాద్, కొక్కిరాల సత్య రావు మున్సిపల్ ప్రజావాణిలో సంబంధిత అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ కరీంనగర్ నగరంలో డంప్ యార్డ్ పొగ వల్ల ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని, దీనిని పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. అధికారంలోకి రాగానే డంప్ యార్డ్ సమస్య పరిష్కరిస్తామని చెప్పి ఎన్నికల్లో మాట ఇచ్చి ఇప్పుడు మాట మార్చడం సరైనది కాదన్నారు. గత పాలకులు కోట్ల రూపాయలు డంప్ యార్డ్ పరిష్కారం కోసం నిధులు కేటాయిచామన్నారు... తప్ప సమస్య పరిష్కరించలేదని, ఇప్పుడు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం డంపు యార్డ్ పరిశీలించి పరిష్కారిస్తామని చెప్పి నెలలు గడుస్తున్నా ఒక కుప్ప కూడా తీసివేయలేని దుస్థితి నెలకొందని అన్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప డంపింగ్ యార్డ్ సమస్య తీరడం లేదని వెంటనే డంప్ యార్డ్ సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో రాజకీయ పక్షాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. వినతి పత్రంకు స్పందించిన అధికారులు ఆరు నెలల్లో డంప్ యార్డును కరీంనగర్ నుండి తరలిస్తామని, విలీన గ్రామాల నుండి ట్రాక్టర్ ల ద్వారా వచ్చే చెత్తను కూడా ఆ విలీన గ్రామాల్లోనే డంపు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. సిపిఐ నాయకులు పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజు,బీర్ల పద్మ,కొట్టే అంజలి, మామిడిపల్లి హేమంత్, సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశం ఎందుకు నిర్వహించడం లేదు?

### ముత్తారం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే మండల సర్వసభ్య సమావేశాన్ని ఎందుకు నిర్వహించడం లేదని అధికారులను బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి ప్రశ్నించారు. మండలంలోని ఓడేడ్ గ్రామంలో ఆయన మీడియాతో మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల తర్వాత సర్పంచ్ ఎన్నికలు నిర్వహించారని ఆయన గుర్తు చేశారు.నూతన సర్పంచులు ఎన్నికై ఐదు నెలలు గడుస్తున్నప్పటికీ, ఇప్పటివరకు మండల సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేయకపోవడం దారుణమన్నారు.ఈ సమావేశం లేకపోవడం వల్ల గ్రామాలలో ప్రజలు తాగునీటి సమస్యలతో పాటు ఇతరత్రా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు కూడా గ్రామాలలో పర్యటించడం లేదని, ప్రస్తుతం ఏ శాఖకు ఏ అధికారి ఉన్నారో కూడా అర్థం కాని గందరగోళ పరిస్థితి నెలకొందని కిషన్ రెడ్డి ఆరోపించారు. ఒకవేళ మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తే,సర్పంచులు మరియు అధికారులు కలిసి గ్రామ సమస్యలపై చర్చించి,ప్రజలకు ఇబ్బందులు లేకుండా పరిష్కారాలు చూపే వీలుండేదని ఆయన అభిప్రాయపడ్డారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి,తక్షణమే మండల సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత

**ప్రజాపక్షం/కరీంనగర్:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 353 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. త్వరితగతిన దరఖాస్తులు పరిష్కరించాలని, పెండింగ్ దరఖాస్తులు క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ లేఅవుట్లపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతి

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** మెట్‌పల్లి పట్టణంలో విచ్చలవిడిగా కొనసాగుతున్న అక్రమ వెంచర్లు, లేఅవుట్లపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ పలువురు వార్డు కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించారు.26వ వార్డు కౌన్సిలర్ బొడ్ల రమేష్ మాట్లాడుతూ, పట్టణంలోని బచ్‌పన్ స్కూల్ సమీపంలో సర్వే నంబర్లు 983, 984, 985, 1001లో రియల్ ఎస్టేట్ వ్యాపారి దానవేణి అలియాస్ కలర్స్ గంగాధర్ వ్యవసాయ భూముల్లో మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ లేఅవుట్లు వేస్తున్నారని ఆరోపించారు. ఎలాంటి రోడ్లు, లింక్ రోడ్లు లేకుండానే లేఅవుట్లు ఏర్పాటు చేసి, చుట్టుపక్కల రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని తెలిపారు.అక్రమంగా ఏర్పాటు చేసిన లేఅవుట్ల హద్దు రాళ్లను వెంటనే తొలగించాలని, ఇందుకు సహకరించిన టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అమాయక ప్రజలు ఇలాంటి అక్రమ లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసి మోసపోకుండా మున్సిపల్ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు.అదేవిధంగా, మెట్‌పల్లి పట్టణంలో మరెన్నో అక్రమ లేఅవుట్లు కొనసాగుతున్నాయని, వాటిపైనా సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ వినతిపత్రంపై 26వ వార్డు కౌన్సిలర్ బొడ్ల రమేష్, 15వ వార్డు కౌన్సిలర్ అరిగెల అనూషరాకేష్, 16వ వార్డు కౌన్సిలర్ అరిసె వనజమురళి, 9వ వార్డు కౌన్సిలర్ బొడ్ల వసుధనాగేష్ సంతకాలు చేసి మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.

## న్యాయవాదులు విధుల బహిష్కరణ

**ప్రజాపక్షం/ధర్మపురి :** ఇటీవల హైదరాబాద్ నగరంలో జరిగిన న్యాయవాది ఖాజా మొయినోద్దీన్ దారుణహత్యను ఖండిస్తూ సోమవారం జగిత్యాల జిల్లా ధర్మపురిలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులను బహిష్కరించారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శి బందెల రమేష్,రామడుగు రాజేష్ లు మాట్లాడుతూ రాష్ట్ర రాజధానిలో న్యాయవాది మోహిజుద్దీన్ ను ఆయన ఇంటి పరిసరాల్లోనే దుండగులు అత్యంత కిరాతకంగా కారుతో ఢీకొట్టి చంపడం దారుణమని అన్నారు.ఈ హత్యను తీవ్రంగా ఖండిస్తూ ధర్మపురిలో కోర్టు విధులను బహిష్కరించినట్లు తెలిపారు. న్యాయవాది మరణానికి కారణమైన భాద్యులపై ప్రభుత్వం వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రమేష్,రాజేష్ లు కోరారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రౌతు రాజేష్,కస్తూరి శరత్ కుమార్,గొంటి కిరీటి,చిలువేరి మనోహర్,తదితరులు ఉన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన బొమ్మ శ్రీరాం చక్రవర్తి

**ప్రజాపక్షం/కరీంనగర్:** తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు కార్పొరేషన్ చైర్మన్‌గా నియమాకమైన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి హైదరాబాద్ లోని సచివాలయంలో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి, తనకు మునూరుకాపు కార్పొరేషన్ చైర్మన్ పదవి కల్పించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



ఈ సందర్భంగా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి కి సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసి, మున్నూరుకాపు సామాజిక వర్గ అభివృద్ధికి, కార్పొరేషన్ ద్వారా సంక్షేమ పథకాలను పేదలకు అందించేలా చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు.

## నేటి నుంచి మార్క్ ఫెడ్ ద్వారా మక్కలు కొనుగోలు

**ప్రజాపక్షం / జమ్మికుంట :**మంగళవారం నుంచి జమ్మికుంట పత్తి మార్కెట్ లో యధావిధిగా మార్క్ ఫెడ్ మక్కలు కొనుగోలు ప్రారంభిస్తున్నట్లు మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం తెలిపారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ రైతులు పండించిన మక్కలను నేరుగా మర్కెట్ యార్డుకు తీసుకొని వచ్చి రూ.2400 ధరకు విక్రయించుకోవాలని దళారులను నమ్మి మోసపోవద్దని ఆమె సూచించారు. రైతులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం పేర్కోన్నారు.

## భీమేశ్వర ఆలయంలో కెసిఆర్ మనవడు హిమాన్షు ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/ వేములవాడ:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయం భీమేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని తెలంగాణ మాజీ ముఖ్యమంత్రికెసిఆర్మనవడు హిమాన్ష్ ఆయన స్నేహితులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా స్వామివారికి కోడె మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం ఆలయంలో స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు వేదొక్త ఆశీర్వచనం చేయగా ఆ లయఇఒస్వామివారిప్రసాదాన్నిఅందించారు.

## ఓడేడ్‌లో అగ్నిప్రమాదం

**ప్రజాపక్షం/ముత్తారం :** పొలాల్లో కొయ్యకాలు, గడ్డికి మంటలు పెట్టడం వల్ల ప్రజల, ప్రభుత్వ ఆస్తులకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని ఓడేడు సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలోని జామ చెట్ల సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు కొయ్యకాలు గడ్డిని తగలబెట్టారు.ఈ మంటలు వేగంగా వ్యాపించడంతో గ్రామానికి త్రాగునీరు అందించే బోరు మోటారు వైరుతో పాటు కొన్ని పైపులు పూర్తిగా కాలిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి వెంటనే స్పందించారు.గ్రామస్తులకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు.సర్పంచ్ ఆదేశాల మేరకు పంచాయతీ సిబ్బంది యుద్ధప్రాతిపదికన రంగంలోకి దిగి, కాలిపోయిన వైర్లు, పైపులను తొలగించి కొత్తవి అమర్చారు. మరమ్మతులు పూర్తి చేసి గ్రామానికి నీటి సరఫరాను పునరుద్ధరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఇప్పటికే ఎండ తీవ్రత అధికంగా ఉందని, ఇలాంటి సమయంలో మంటలు పెట్టడం వల్ల ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయని అన్నారు.రైతులు,గ్రామస్తులు ఎవరూ పొలాల్లో మంటలు పెట్టకూడదని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు. కాక వెంటనే స్పందించి గ్రామ పంచాయతీ సిబ్బందిచే మరమ్మతులు చేయించిన ఉపసర్పంచ్ దాసరి ప్రసాద్ గౌడ్ దాసరి రవీందర్ గౌడ్,గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేందర్,కారోబార్ ప్రభాకర్ ని అభినందించారు.

# అర్జీలు సకాలంలో పరిష్కరించాలి: కలెక్టర్

### 300 దరఖాస్తుల రాక



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ప్రజావాణి అర్జీలు సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సిరిసిల్ల సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మొత్తం దరఖాస్తులు 300 వచ్చాయి.

**సద్వినియోగం చేసుకోవాలి**

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంతోపాటు సిరిసిల్ల, వేములవాడ ఆర్‌డిఒ కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా రెవెన్యూ డివిజన్ల కార్యాలయాలలోనూ ప్రజావాణి కొనసాగుతుందని, స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని సూచించారు. సిరిసిల్ల ఆర్‌డిఒ కార్యాలయంలో ఆర్‌డిఒ రాజేందర్ రెడ్డి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 9 దరఖాస్తులు రాగా, సంబంధిత శాఖల అధికారులకు అందించి పరిష్కరించాలని ఆదేశించారు. వేములవాడ ఆర్‌డిఒ కార్యాలయంలో ఆర్‌డిఒ కెవిఎస్‌బి కుమారి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 12 దరఖాస్తులు రాగా, సంబంధిత శాఖల అధికారులకు అందించి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.సుల్తానాబాద్ మండలం మియాపూర్ గ్రామానికి చెందిన గండి సుగుణ తనకు అంత్యోదయ కార్డు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పౌరసరఫరాల శాఖ అధికారిక రాస్తూ నిబంధనలు ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని ఒక కలెక్టర్ సూచించారు.గోదావరిఖని చెందిన సువర్ణ గోదావరిఖని ఆసుపత్రిలో ఔట్సోర్సింగ్ ద్వారా పేషంట్ కేర్ విభాగం క్రింద తనకు పని చూపించినప్పటికీ 15 రోజులలో తొలగించారని తనకు పని తిరిగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా గోదావరిఖని ఆసుపత్రి సూపరింటెండెంట్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి పట్టణానికి చెందిన మాచర్ల సుగుణ తన భర్త మరణించారని తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా సంబంధిత అధికారులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం, జ్ఞానం అందించే చక్కటి వాతావరణం అంగన్వాడీ సెంటర్లలోనే

### మున్సిపల్ చైర్మన్ జిందం కళ చక్రపాణి



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ప్రైవేట్ పాఠశాలల కంటే ఎక్కువ ఆరోగ్యము జ్ఞానము అందించే చక్కటి వాతావరణం అంగన్వాడీ సెంటర్లలోనే ఉంటుందని సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ జిందం కళ చక్రపాణి అన్నారు. సోమవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో నిర్వహిస్తున్న మహిళా సంక్షేమ వారోత్సవాల లో భాగంగా స్థానిక 24 వ వార్డు రాజీవ్ నగర్ లో రెండవ అంగన్వాడీ కేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు పోషక ఆహారాన్ని అందిస్తూ వారిని బుజ్జగిస్తూ నచ్చచెప్పుతూ సులువైన పద్ధతుల్లో వారికి చక్కటి జ్ఞానాన్ని ఓపికతో అంగన్వాడి టీచర్లు అందిస్తారన్నారు కొంతమంది తమ పిల్లల్ని చాలా మంచిగా జ్ఞానవంతులుగా తీర్చిదిద్దాలనే క్రమంలో ప్లే స్కూల్ వంటి ప్రైవేట్ స్కూలుకు పంపిస్తూ ఉంటారు కానీ అంతకు మించి అంగన్వాడీలో విద్య దొరుకుతుందన్నారు. అంగన్వాడీ సెంటర్ల ద్వారా గర్భిణీ స్త్రీలకు కూడా పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నారని దీన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మున్సిపల్ విప్ బుర్ర మల్లికార్జున్, కౌన్సిలర్ మామిడాల మహేష్, సిడిపిఓ ఉమారాణి, రాజీవ్ నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, మహిళలు పాల్గొన్నారు.

# రైతులు పంట అవశేషాలు కాల్చొద్దు : ఎస్ఐ

**ప్రజాపక్షం / గంగాధర :**వ్యవసాయ భూముల్లో పంట కోత అనంతరం మిగిలిపోయన గడ్డి, వరి కొయ్యలు ఇతర పంట అవశేషాలను కాల్చకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని గంగాధర ఎస్సై వంశీకృష్ణ సూచించారు. ప్రస్తుతం పంటల కోతల అనంతరం కొంతమంది రైతులు పొలాల్లో మిగిలిన అవశేషాలను తగలబెడుతున్నట్లు గమనిస్తున్నామని ఇది ప్రమాదకరమైన చర్య అని తెలిపారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఒకసారి మంటలు వ్యాపిస్తే సమీపంలోని పంట పొలాలు, విద్యుత్ స్తంభాలు, చెట్లు ఇతర ఆస్తులకు నష్టం కలిగే ప్రమాదం ఉందన్నారు. అదేవిధంగా గ్రామాల సమీపంలో మంటలు చెలరేగితే ప్రజల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడే అవకాశం ఉందని అన్నారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల వాతావరణంలో హానికరమైన పొగ వ్యాపించి పర్యావరణ కాలుష్యం పెగుగుతుందని ఎస్సై పేర్కోన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు అలాగే శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి ఇబ్బందులు కలుగుతాయని వివరించారు. అంతేకాకుండా పొలాల్లో ఉన్న ఉపయోగకరమైన సూక్ష్మజీవులు నశించి భూమి సారవంతం తగ్గిపోతుందన్నారు. వరికొయ్యలు ఇతర పంట అవశేషాలను కాల్చకుండా భూమిలోనే దున్నితే అవి సహజసిద్ధమైన సేంద్రీయ ఎరువులుగా మారి భూమి నాణ్యతను పెంచుతాయని అన్నారు. దీనివల్ల రసాయన ఎరువువ వినియోగం తగ్గి రైతులకు ఆర్థికంగా కూడా లాభం చేకూరుతుందని తెలిపారు.

## రైతులను దోపిడీ చేస్తున్న ప్రభుత్వం

**ప్రజాపక్షం / మానకొండూర్ :**రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తూ వారిని నిలువునా దోపిడికి గురిచేస్తుందని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్కపల్లి పౌలు ఆరోపించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎల్కపల్లి పౌలు మాట్లాడుతూ మానకొండూర్ మండలం పచ్చునూర్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాల్లో పెద్ద ఎత్తున అక్రమాలు, మోసాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. రైతులు ధాన్యం తెచ్చి కేంద్రాల్లో పోసి నెల రోజులు గడుస్తున్నా ఇంత వరకు కొనుగోలు ప్రక్రియ ను పూర్తి చేయలేదని అన్నారు. ధాన్యం కొనుగోలు చేయకపోగా తాలు, తరుగు పేరుతో క్వింటాలుకు ఏకంగా 8 నుంచి 9 కిలోల వరకు కటింగ్ చేస్తూ రైతులను నట్టేట ముంచుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దోపిడి వ్యవహారంలో ప్రభుత్వ అధికారులతో రైస్ మిల్లర్లు కుమ్మక్కయ్యారని రైతులు బహిరంగాగానే ఆరోపిస్తున్నారని పౌలు పేర్కోన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఎదురవుతున్న గన్నీ బ్యాగుల కొరతను వెంటనే తీర్చాలని ఏలాంటి కటింగ్ లేకుండా తక్షణమే వరి ధాన్నాయన్ని కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల పక్షాన పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, బాధిత రైతులు పాల్గొన్నారు.

## నష్టపోయిన గీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

**ప్రజాపక్షం/జమ్మికుంట :**జమ్మికుంట మండలం మడిపల్లి తనుగుల వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి కమలాపూర్ మండల కేంద్రంలో జరిగిన అగ్ని ప్రమాదంలో వేల సంఖ్యలో తాటి ఈత వనాలు దగ్ధం కాగా ఈ మేరకు సోమవారం తనుగుల మడిపల్లిలో ఘటనా స్థలాన్ని సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గండి రంజిత్ కుమార్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదవశాత్తు జరిగిన ఈ అగ్ని ప్రమాదంలో వేల సంఖ్యలో తాటి ఈత వనాలు దగ్ధం కావడం బాధాకరమని అవేదన వ్యక్తం చేశారు. నిత్యం కల్లు గీస్తూ జీవనోపాధి పొందుతున్న ఎంతో మంది గీత కార్మికులు ఈ ప్రమాదం వల్ల ఉపాధి కొల్పోయి రోడ్డున పడ్డారని వారిని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. త్వరలోనే సంబంధిత ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రం అందజేస్తున్నట్లు రంజిత్ కుమార్ గౌడ్ తెలిపారు.

## దుర్షెడ్ పాఠశాల నిర్మాణ బిల్లులు విడుదల చేయాలి

**ప్రజాపక్షం/కొత్తపల్లి :**కరీంనగర్ జిల్లా దుర్షెడ్ గ్రామంలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్మించిన కాంపౌండ్ వాల్, ప్రధాన గేట్ నిర్మాణ పనులకు సంబంధించిన బిల్లులు ఇప్పటికీ విడుదల కాలేదని కాంట్రాక్టర్ గోలి రాజలక్ష్మి సంతోష్ సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కు ఇచ్చిన వినతిపత్రంలో తెలిపారు. నిర్మాణ పనులు పూర్తయి నాణ్యత పరిశీలనతో పాటు ఎంబి రికార్డు ప్రక్రియ కూడా పూర్తయిందని పేర్కోన్నారు. సంబంధిత శాఖలకు అవసరమైన అన్ని పత్రాలను సమర్పించినప్పటికీ బిల్లు మొత్తం ఇంకా పెండింగ్ లో ఉన్నాయనన ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు విడుదల కాకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరారు.

## ముగిసిన వేసవి శిక్షాణ శిబిరం



**ప్రజాపక్షం/మానకొండూర్ :**మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) లో మే 11 నుంచి 25 వరకు విద్యార్థులకు నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం సోమవారంతో ముగిసింది. ఈ శిబిరంలో విద్యార్థులకు క్రీడలు, నృత్యం, ఫైన్ ఆర్ట్, సంగీతం, కంప్యూటర్ అంశాలలో శిక్షణ ఇచ్చారు. చివరి రోజు విద్యార్తుల కోలాటం మానకొండూ ర్ చౌరస్తాలో ప్రదర్శించడం అందరినీ ఆకట్టుకుంది. ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఆర్ . శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ విరామ సమయంలో నిర్వహించే శిక్షణను వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా శిక్షణ అందించిన ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శ్రీనివాస సీనియర్ ఉపాధ్యాయులు ఏ.దీపారాణి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘన ఏర్పాట్లు చేయాలి

ప్రజాపక్షం/రామగిరి : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు సూచించారు. అందుకు తగిన ఏర్పాట్లను చేయాలని అన్నారు.జీ.ఎం కార్యాలయమునందు సోమవారం వివిధ గనుల, విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జూన్2 న అన్ని గనులు, విభాగాల్లో ఉదయం జాతీయ పతాకాన్ని ఎగరవేయాలని, గనులను, కార్యాలయాలను మామిడి తోరణాలతో, కొబ్బరి, అరటి ఆకులతో, రంగు రంగుల కాగితాలతో అలంకరించాలని సూచించారు. రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణము ముందు గల అమరవీరుల స్థూపానికి, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పుష్పాలతో నివాళులు అర్పించనున్నట్లు తెలిపారు.అనంతరం తెలంగాణ రన్ జి.ఎం కార్యాలయం వరకు జరుగుతుందని తెలిపారు. స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణములో సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని, రుచికరమైన తెలంగాణ రుచులను తెలిపే తినుబండారాల స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. తెలంగాణ సంస్కృతిని తెలిపేల సాంస్కృతిక కార్యక్రమాలు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ఉద్యోగులు, వారి కుటుంబాలకు సంతోషించేలా వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేసి వేడుకలను ఘనంగా నిర్వహించాలని అందుకు కావలసిన ప్రణాళికలను రూపొందించుకోవాలని సంబంధిత అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.ఈ సమావేశంలో ఏరియా ఇంజినీర్ సుధాకర్ రెడ్డి, ఎస్వోటుజియం బి.వి.సత్య నారాయణ,ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె. రాజశేఖర్, ప్రవీణ్ వి ఫొంటింగ్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, ఐ ఈ డిజియం బి.టి. మురళీ కృష్ణ, ఫైనాన్స్ డిజియం సి. జె.సురేఖ, ఏరియా వర్క్ షాప్ డిజియం మేనేజర్ రాంరెడ్డి , ఎస్టేట్స్ అధికారి ఐలయ్య,అధికారులు , వివిధ గనుల,విభాగాల అధిపతులు,అధికారులు, సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల విధుల బహిష్కరణ

ప్రజాపక్షం/సుల్తానాబాద్: హైదరాబాద్ హైకోర్టు న్యాయవాది ఖాజా మొయినుద్దీన్ పై జరిగిన దారుణ హత్యను తీవ్రంగా ఖండిస్తూ సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వొడ్నాల రవీందర్ మాట్లాడుతూ మొహినిద్దీన్ ను హత్య చేసిన నిందితులపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకొని,బాధ్యులను చట్టం ముందు నిలబెట్టాలని డిమాండ్ చేశారు.అలాగే న్యాయవాదుల భద్రత కోసం ప్రభుత్వం ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. మృతుని కుటుంబ సభ్యులకు బార్ అసోసియేషన్ తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఆవునూరి సత్యనారాయణ న్యాయవాదులు భూసారపు బాలకిషన్ ప్రసాద్, జోగుల రమేష్,బోయిని భూమయ్య,గుడ్ల వెంకటేష్,మల్యాల కరుణాకర్, అంబాల రాజు,సందీప్ పాల్గొన్నారు.

## ముగిసిన సమ్మర్ క్యాంపు శిక్షణ తరగతులు

ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారంతో 15 రోజుల సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు రాజన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా క్యాంపులో సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ శిక్షణ, గ్రంథాలయ వినియోగం, ఆటలు, పాటలు, ఇండోర్–ఔట్‌డోర్ గేమ్స్‌తో పాటు మ్యాథ్స్, తెలుగు, హిందీ, ఇంగ్లీష్ సబ్జెక్టుల్లో ప్రత్యేక శిక్షణ ను విద్యార్థులకు అందించినట్లు ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ నవీన్ కుమార్ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ అందజేసి అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు, నైపుణ్య ఉపాధ్యాయులు ఉన్నారని, విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎస్ఐ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిన్నయ్య, నర్సయ్య,ప్రేమ్ కుమార్, కవిత,రాజ్యలక్ష్మి ,రమేష్,ప్రవీణ్ కుమార్,రేణుక,ప్రదీప్ కుమార్,సి ఆర్పిలు,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మంత్రి పరామర్శ

ప్రజాపక్షం/ధర్మపురి : ధర్మపురి మండలంలో ఇటీవల మృతిచెందిన పలువురి కుటుంబాలను సోమవారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరామర్శించారు.నాగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లవెల్లి కృష్ణారెడ్డి తల్లి వెంకటవ్వ మృతిచెందగా విషయం తెలుసుకున్న మంత్రి వారి నివాసానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అదేవిధంగా ధర్మపురి పట్టణానికి చెందిన వెటర్నరీ రిటైర్డ్ ఉద్యోగి ఆకుల దేవయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మంత్రి సదరు కుటుంబ సభ్యులను పరామర్శించారు.వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష ఉపాధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, వేముల రాజేష్,కౌన్సిలర్లు చీపిరిశెట్టి రాజేష్,కొమిరెల్లి పవన్ కు మార్, నాయకులు కె.సుధాకర్ రావు లు ఉన్నారు.

# పునరావసం కల్పించి ఆదుకోండి

### నారాయణపూర్ వాసులు ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు



ప్రజాపక్షం / గంగాధర : గంగాధర మండలంలోని నారాయణపూర్ గ్రామాన్ని పూర్తిస్థాయి ముంపు గ్రామంగా ప్రకటించి పునరావాసం కల్పించాలని సోమవారం గ్రామస్థులు జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో కలెక్టరేట్ చేరుకొని మీడియాతో తమ గోడు వెళ్లబోసుకున్నారు. రిజర్వాయర్ వల్ల తమ ఇండ్లలోకి నీరు వస్తున్నాయని విషపూరిత పాములు, కీటకాల భయంతో కాలం వెళ్లదీస్తున్నామని , 15 ఏళ్లుగా అధికారులకు, ప్రజా ప్రతినిధులకు తమ బాధలు చెప్పుకున్నా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వాయర్ నిండినప్పుడు నీరు ఇండ్లలోకి చేరి కట్టలు జాలుపట్టి గోడలు పగుళ్లు బారడం వల్ల ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నామని నిలిచిపోయిన మురికి నీటి దుర్వాసన వల్ల అనారోగ్యాల బారిన పడుతున్నామని వాపోయారు. గతంలో అధికారులు కేవలం 26, 27 ఇండ్లను మాత్రమే ముంపు పరిధిలోకి తీసుకొని పరిహారం అందించారు. అయితే తమ మొత్తం గ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రకటించి అందరికీ పరిహారం అందించి పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు.

# జీవనాధారం కోల్పోయిన గీత కార్మికులు

### జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌కు నిజామాబాద్ ఎంపి అరవింద్ లేఖ

ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :ఉపాధి కోసం ఈత చెట్లపైనే ఆధారపడి జీవిస్తున్న గీత కార్మికులు, చిన్న తరహా రైతులు జగిత్యాల జిల్లాలో జరిగిన ఈత చెట్ల అగ్ని ప్రమాదం పై క్షేత్రస్థాయిలో సర్వే జరిపి బాధితులకు నష్టపరిహారం అందజేయాలని నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు సోమవారం లేఖ రాశారు.ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ జిల్లాలో జరిగిన అగ్ని ప్రమాదాల వల్ల కార్మికులు తీవ్ర సంక్షోభంలో పడ్డారన్నారు.ప్రమాదవశాత్తు వందలాది ఈత చెట్లు కాలిపోవడంతో, ఆ కుటుంబాల ఆదాయ వనరులు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు.ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి బాధితులకు తక్షణమే ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందజేయాలని డిమాండ్స్ చేశారు.అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో సర్వే చేస్తూ. సంవత్సరాల పాటు కంటికి రెప్పలా కాపాడుకున్న ఈత చెట్లు క్షణాల్లో కాలిపోవడం బాధాకరమని, క్షేత్రస్థాయిలో నష్టాన్ని అంచనా వేయడానికి రెవెన్యూ, ఎక్సైజ్ శాఖల అధికారులతో వెంటనే సర్వే నిర్వహించాలన్నారు.ప్రతి బాధితుడికి న్యాయం జరిగేలా చూడాలని ఆయన కోరారు.రాజకీయాలకు అతీతంగా ఆదుకోవాలని,ప్రభుత్వం ఎటువంటి రాజకీయ వివక్ష చూపకుండా, మానవీయ దృక్పథంతో బాధితులను ఆదుకోవాలని ఎంపీ సూచించారు. గీత వృత్తిపై ఆధారపడిన కుటుంబాలు ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయని,ఈ ప్రమాదం వారిని మరింత కుంగదీసిందని ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆర్థిక సాయం ప్రకటించాలన్నారు.భవిష్యత్తులో జాగ్రత్తలు అవసరమనిఇటువంటి అగ్ని ప్రమాదాలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాలని, ఈత వనాల రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎంపీ ధర్మపురి అర్వింద్ అధికారులను ఆదేశించారు. అగ్నిప్రమాదాల నివారణకు అవసరమైన అప్రమత్తత,అవగాహన కల్పించాల్సినబాధ్యతయంత్రాంగంపై ఉందని ఆయన పేర్కొన్నారు.

# ట్రాఫిక్ సిబ్బంది ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు



ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :జగిత్యాల జిల్లా ఎస్పిఅశోక్ కుమార్ట్రాఫిక్ విధులు నిర్వహించే సిబ్బంది ఆరోగ్య రక్షణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు.జిల్లాలో పెరుగుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ఆరోగ్య రక్షణ కోసం జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా స్థానిక ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్‌లో జిల్లా ఎస్పిఅశోక్ కుమార్ ట్రాఫిక్ సిబ్బందికి కూలింగ్ గాగుల్స్ మరియు వాటర్ ఫ్లాస్కులను పంపిణీ చేసి మాట్లాడారు.ప్రస్తుతం జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ సిబ్బంది ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు,జాతీయ రహదారుల వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు.ఎండ తీవ్రత కారణంగా కలిగే డీహైడ్రేషన్,హీట్ స్ట్రోక్, అలసట వంటి ఆరోగ్య సమస్యల నుండి సిబ్బందిని రక్షించేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రోడ్లపై వాహన రాకపోకలను క్రమబద్ధీకరించడం మాత్రమే కాకుండా రోడ్డు ప్రమాదాల నివారణలో కూడా వారి పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. అలాంటి సిబ్బంది ఆరోగ్యాన్ని కాపాడటం పోలీస్ శాఖ బాధ్యత అని అన్నారు.అలాగే విధుల్లో ఉన్న ట్రాఫిక్ సిబ్బంది తరచూ నీరు తాగుతూ శరీరంలో నీటి శాతం తగ్గకుండా చూసుకోవాలని సూచించారు. అవసరమైతే కొద్దిసేపు నీడలో విశ్రాంతి తీసుకోవాలని, ఎండ తీవ్రతను నిర్లక్ష్యం చేయవద్దని తెలిపారు. జిల్లా పోలీస్ శాఖ సిబ్బంది సంక్షేమానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తోందని, భవిష్యత్తులో కూడా అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు కొనసాగుతాయని ఎస్‌పితెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి చేతన్ నితిన్, డిఎస్‌పి పురుషోత్తం రెడ్డి, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్,ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేశం,తదితరులు ఉన్నారు.

## విద్యుత్ అంతరాయాలపై చర్యలు

ప్రజాపక్షం/పెద్దపల్లి : వేసవి తీవ్రత దృష్ట్యా సింగరేణి ఆర్జీ1 ఏరియా కంపెనీ క్వార్టర్లలో విద్యుత్ సరఫరా అంతరాయాలు లేకుండా చూడాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన ఆర్జీ వన్ ఎజిఎం తో కలిసి మాట్లాడుతూ గత కొన్ని వారాలుగా ఆర్జీ1 ఏరియాలోని కంపెనీ క్వార్టర్లలో అప్పుడప్పుడు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని, దీనివల్ల కార్మికుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. విధులు ముగించి విశ్రాంతి కోసం ఇంటికి వచ్చే సమయంలో కరెంట్ లేకపోవడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.వేసవి దృష్ట్యా క్వార్టర్లలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏరియా వర్క్‌షాప్ డిపార్ట్‌మెంట్ కార్యదర్శి బలుసు రవి.తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ బోనాల కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే

ప్రజాపక్షం/కొడిమ్యాల: కొడిమ్యాల పట్టణ కేంద్రానికి చెందిన ముదిరాజ్ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో జరుగుతున్నా శ్రీ పెద్దమ్మ తల్లీ బోనాల కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారు పాల్గొని అమ్మవారిని దర్శించుకొన్నారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు మరియు కొడిమ్యాల గ్రామ సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, ఉపసర్పంచ్ గుర్రం నర్సయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కొండూరి రాజేష్, ప్యాక్స్ చైర్మన్ మెన్నేని రాజనర్సింగరావు,గోగురి మహిపాల్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచ్లు కడారి మల్లేశం,నేరెళ్ల మహేష్,గంగవ్వ,నాయకులు పర్లపల్లి ప్రసాద్,మ్యాకల మల్లేశం,అజయ్ గౌడ్, గోల్కొండ రాజు,చొక్కాల నాగార్జున,వినోద్ రెడ్డి,లింగాల అజయ్,పిడుగు అనిల్ రెడ్డి,కొత్తూరి సతీష్,రంజిత్,నిఖిల్,సాయి,సన్నీ,తదితరులు పాల్గొన్నారు.

## చౌడాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి అడ్లూరి

ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని శ్రీరాములపల్లి అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న శ్రీదేవి చౌడమ్మ పట్నాల జాతర వేడుకలు భక్తిశ్రద్ధలతో సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చౌడమ్మ అమ్మవారిని దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎఎంసి చైర్మన్ భీమ సంతోష్ , వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపల్లి గంగన్న , జనరల్ సెక్రెటరీ జెల్లా అనిల్ యాదవ్,మాజీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, నాయకులు రమేష్ రెడ్డి ,నరసింహారెడ్డి, శనిగారపు మల్లేశం ,కట్ట లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యాదవ సంఘం సభ్యులు, కుల బంధువులు గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు చీరల పంపిణీ

ప్రజాపక్షం/జమ్మికుంట:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం సోమవారం మున్సిపల్ కమీషనర్ గుట్టల మల్లిఖార్జున స్వామి అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళా సంఘాలలోని సభ్యులకు, సంఘంలో లేని మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ చీరల పంపిణీ కార్యక్రమం మరో 3 రోజులు ఉంటుందని తెలిపారు. మహిళలు మీ వార్డులలో పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. కౌన్సిలర్ మార్త రాజు, వార్డు ఆఫీసర్ గోపి భాస్కర్ , పలువురు మహిళలు పాల్గొన్నారు.

## చాందా(టీ)లో అంగన్‌వాడీ, విఏ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/ఆదిలాబాద్ రూరల్:** మండలంలోని చాందా(టీ) గ్రామ పంచాయతీ పరిధిలో రూ.22లక్షల రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నూతనంగా నిర్మించబోయే అంగన్‌వాడీ, వీఏ భవనాలకు సోమవారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ సంతోష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయ, గ్రామ సర్పంచ్ మంజూష అఖిలేష్, ఉప సర్పంచ్ గంద్రత్ వినోద శ్రీనివాస్, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## కలమడుగులో వోల్టేజ్ సమస్య పరిష్కరించాలి

**ప్రజాపక్షం/జన్నారం:** జన్నారం మండలం కలమడుగు గ్రామంలో గత కొంతకాలంగా నెలకొన్న లో వోల్టేజ్ సమస్యను వెంటనే పరిష్కరించాలని 8వ వార్డు సభ్యుడు ఎల్కుసి సత్తన్న కోరారు. గ్రామంలో తక్కువ వోల్టేజ్ సమస్య తీవ్రంగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. లో వోల్టేజ్ కారణంగా ఇంటి విద్యుత్ పరికరాలు సరిగా పనిచేయకపోవడంతో పాటు గ్రామస్తులు నిత్యావసర పనుల్లో ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా రాత్రి సమయంలో విద్యుత్ సరఫరా మరింత బలహీనంగా ఉండటంతో ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందన్నారు. గ్రామంలో పెరుగుతున్న విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని కలమడుగు ప్రాంతంలో అదనపు సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని అధికారులకు వినతి చేశారు. ఈ సమస్యను వెంటనే పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, నరేష్, గోపాల్, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కౌటాలలో మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభం

**ప్రజాపక్షం/కౌటాల:** కౌటాల ద్వారకా బజార్ శిక్షణ కేంద్రంలో స్వయం సహాయక సంఘ మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సూర్యచంద్ర మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిక్షణ తొలి బ్యాచ్‌లో 50 మంది మహిళలు పాల్గొన్నారు. కౌటాల సర్పంచ్ రిబ్బన్ కట్ చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్‌బిఐ బ్రాంచ్ మేనేజర్ హాజరై మహిళలకు ఆర్థిక సహాయం, స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించారు. మహిళలు స్వయం సమృద్ధి సాధించేందుకు ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య ప్రతినిధులు, బ్యాంకు సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### కలెక్టర్ కె. హరిత



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వచ్చే దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ భవన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణులతో కలిసి హాజరై అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అధికారుల సమన్వయంతో త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితులు తమ సమస్యలపై అర్జీలు సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం చిర్రకుంటకు చెందిన నాగేష్ భూమి ఆన్‌లైన్ చేసి పాస్ పుస్తకంలో నమోదు చేయాలని, సిర్పూర్ యు మండలం మహాగాంకు చెందిన కొడప హిరామన్ తనను తిరిగి క్షేత్ర సహాయకుడిగా చేర్చుకోవాలని కోరారు. అలాగే కోహినూరుకు చెందిన మండాడి రంభ ఇందిరమ్మ ఇల్లు, చెడ్వాయికి చెందిన రాజయ్య ఆర్థిక సహాయం, కిష్టాపూర్‌కు చెందిన సునార్ కార్ లింగయ్య భూ సమస్య పరిష్కారం, బోరిగంకు చెందిన సాహస్తి దివ్యాంగ పెన్షన్, ఆసిఫాబాద్‌కు చెందిన విజయ్ కుమార్ వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

# విఓఎల నిరవధిక సమ్మె 8వ రోజుకు చేరిక



**ప్రజాపక్షం/కౌటాల:** కౌటాల మండలం వివోఏ జెఏసి యూనియన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరవధిక సమ్మె సోమవారం 8వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా వివోఎలు చెవిలో పువ్వులు పెట్టుకొని వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 26 సంవత్సరాలుగా ఐకేపీలో క్షేత్ర స్థాయి సహాయకులుగా పనిచేస్తూ తక్కువ గౌరవ వేతనంతో కుటుంబాలను పోషించడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రోజుకు రూ.166 మాత్రమే వేతనం అందుతోందని పేర్కొన్నారు. మహిళా సంఘాలను అభివృద్ధి చేసి వేలాది మందిని ఆర్థికంగా బలపరిచే పనిలో ఉన్న తమకు ప్రభుత్వం కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివోఏ జెఏసి నాయకులు, మండల పరిధిలోని వివోఏలు పాల్గొన్నారు.

# యూరియా పరిమితిని ఎత్తివేయాలని బిజెపి ధర్నా



**ప్రజాపక్షం/వాంకిడి :** తెలంగాణలో ఫర్టిలైజర్ ఫార్మర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియా పంపిణీపై విధించిన పరిమితిని ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ వాంకిడి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు బిజెపి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎలగతి సుచిత్ మాట్లాడుతూ దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో మాత్రమే ఈ యాప్ ద్వారా ఎకరానికి రెండు బస్తాల యూరియా మాత్రమే ఇవ్వడం రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందన్నారు. మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మాదిరిగా రైతులకు అవసరమైనంత యూరియా అందించాలని డిమాండ్ చేశారు. ఫర్టిలైజర్ ఫార్మర్ యాప్‌ను పూర్తిగా తొలగించి గతంలో లాగే సరిపడా యూరియా సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పెందోర్ మారుతి, కోట్నాక్ రాంశావ్, మండల ప్రధాన కార్యదర్శి రామగిరి విశాల్, మండల ఉపాధ్యక్షులు ఏకబిల్వం నరేందర్, బీజేవైఎం మండలాధ్యక్షుడు మండోకర్ వికాస్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు దుర్గం వానేష్, రైతులు పూసం శంకర్, సీడం పగ్గు, చందన్ షావ్, కొట్నాక కిష్టు, భీమ్రావు, దాది రావు పాల్గొన్నారు.

# పర్యావరణ స్పృహతో ముగిసిన సమ్మర్ క్యాంప్



**ప్రజాపక్షం/కాగజ్ నగర్ :** పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఓల్డ్ కాగజ్‌నగర్‌లో నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాడి దేవాజీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాటలు, నృత్యాలు, నాటికలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే లక్ష్యంగా ఈ క్యాంప్ నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి చెట్ల పెంపకం, ప్లాస్టిక్ నిర్మూలన, నీటి సంరక్షణ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో పర్యావరణ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి జాతీయ హరిత దళం జిల్లా కోఆర్డినేటర్, పర్యావరణ విద్యా అంబాసిడర్ కటుకం మధుకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు పర్యావరణం పట్ల స్నేహభావం, బాధ్యతను కలిగి ఉండాలని సూచించారు. వాతావరణ మార్పులకు, ప్రకృతి వైపరీత్యాలకు కారణమవుతున్న అంశాలను తెలుసుకొని వాటి పరిష్కారానికి తగిన నైపుణ్యాలను అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, రిసోర్స్ పర్సన్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలికలకు పోషకాహార కిట్ల పంపిణీ

**ప్రజాపక్షం/పెంచికలపేట్ :** మండలంలోని ఎల్కపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బాలికలకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార కిట్లను సర్పంచ్ భక్తు రాంచందర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని బాలికలు, మహిళలు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్న వయస్సు నుంచే సరైన పోషకాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. ప్రభుత్వం మహిళలు, బాలికల సంక్షేమం కోసం అమలు చేస్తున్న అనేక పథకాలను ప్రజలందరికీ చేరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, మహిళలు, యువతులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన కార్మికులకు స్పెషల్ లీవ్ ఇవ్వాలి

**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** అనుకోని ప్రమాదాలలో గాయపడిన వారికి, గర్భిణీ మహిళలకు, తలసేమియా బాధితులకు రక్తదానం చేసి ప్రాణాలు కాపాడేందుకు ముందుకు వస్తున్న కార్మికులను ఇబ్బందులకు గురి చేయడం తగదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) డిప్యూటీ జనరల్ సెక్రటరీ అల్లి రాజేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రక్తదానం చేసిన వారికి గుర్తింపుగా ఒక రోజు ప్రత్యేక సెలవు మంజూరు చేయాలని ఉత్తర్వులు ఇచ్చిందని తెలిపారు. సింగరేణి సంస్థ కూడా సర్క్యులర్ ద్వారా రక్తదానం చేసిన కార్మికులకు స్పెషల్ లీవ్ ఇవ్వాలని పేర్కొన్నదని గుర్తు చేశారు. సింగరేణిలోని పలు ఏరియాలలో గతంలో నిర్వహించిన రక్తదాన శిబిరాల్లో పాల్గొన్న కార్మికులకు ప్రత్యేక సెలవులు మంజూరు చేసిన యాజమాన్యం, ప్రస్తుతం ఆర్కే న్యూటెక్ గనిలో మాత్రం స్పెషల్ లీవ్ మంజూరు చేయకపోవడం వల్ల కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా గని యాజమాన్యం పునరాలోచన చేసి రక్తదానం చేసిన కార్మికులకు స్పెషల్ లీవ్ మంజూరు చేసి, మరింత మంది ప్రాణదాతలుగా నిలిచేలా ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు.

## అడవి పంది దాడిలో గొర్రెల కాపరికి గాయాలు



**ప్రజాపక్షం/జన్నారం :** జన్నారం మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన గొర్రెల కాపరి పెంకర్ల మల్లేష్‌పై అడవి పంది దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. గొర్రెలను మేపేందుకు అడవి పక్కకు వెళ్లిన సమయంలో ఆయనపై ఒక్కసారిగా అడవి పంది దాడి చేసిందని, పెద్దగా కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు రావడంతో పంది పారిపోయిందని బాధితుడు తెలిపాడు. ఈ దాడిలో మల్లేష్ కుడి కా లు తొడపై తీవ్ర గాయాలు కాగా వెంటనే స్థానికులు జన్నారంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. అడవి పంది దా డిలో గాయపడ్డ పెంకర్ల మల్లేష్‌కు అటవీశాఖ అధికారులు నష్టపరిహా రం చెల్లించి ఆదుకోవాలని చింతలపల్లి సర్పంచ్ సురేష్ గౌడ్ కోరారు.

## జెడ్‌పిఎస్‌హెచ్‌లో సమ్మర్ క్యాంప్ ముగింపు



**ప్రజాపక్షం/పెంచికలపేట్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమ్మర్ క్యాంప్ సోమవారంతో ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి సర్పంచులు భక్తు రాంచందర్, షేక్ ఉస్మాన్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు బహుమతులు, ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని, సృజనాత్మక కార్యక్రమాల్లో పాల్గొని తమ ప్రతిభను పెంపొందించుకోవాలని సూచించారు. సెలవు రోజుల్లో ఇటువంటి క్యాంపులను సద్వినియోగం చేసుకోవడం వల్ల విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలు వెలికితీసేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ నిర్మల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జన్నారంలో అరుదైన గ్రేటర్ పెయింటెడ్ స్నైప్ పక్షి దర్శనం

**ప్రజాపక్షం/జన్నారం :** జన్నారం పట్టణ శివారులోని చెక్కపెల్లి కుంట ప్రాంతంలో అరుదైన చిత్తడి నేలల పక్షి గ్రేటర్ పెయింటెడ్ స్నైప్ దర్శనమిచ్చింది. ఈ పక్షి సాధారణంగా మడులు, చెరువులు, వరి పొలాలు వంటి తడిబయళ్లలో కనిపిస్తుంది. గుబురుగా పెరిగిన గడ్డి మధ్య సంచరించే ఈ పక్షి చాలా అరుదుగా కనిపిస్తూ పురుగులు, చిన్న నీటి జీవులను ఆహారంగా తీసుకుంటుంది. చెక్కపెల్లి కుంట వద్ద ఈ పక్షి నమోదు కావడం జన్నారం ప్రాంతంలోని చిత్తడి నేలల పర్యావరణ ప్రాధాన్యతను తెలియజేస్తోందని, వీటి సంరక్షణ జీవవైవిధ్య పరిరక్షణకు ఎంతో అవసరమని వన్యప్రాణి పరిశోధకుడు డాక్టర్ వెంకట్ ఎనగందుల తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనే స్వయంగా ఈ అరుదైన పక్షిని గుర్తించి చిత్రీకరించారు.

# రైతన్నకు భరోసాగా అల్లోల... మండుటెండల్లోనూ కొనుగోలు కేంద్రాల సందర్శన

ప్రతి గింజ కొనుగోలు అంతుంది
అంటూ రైతులకు ధైర్యం
అధికారులకు స్పష్టమైన సూచనలు
వేగంగా కొనుగోళ్ళపై ప్రత్యేక దృష్టి
అధికారంలో లేకున్నా రైతు పక్షాన నిలు-స్తున్న మాజీ మంత్రి అల్లోల



**ప్రజాపక్షం / నిర్మల్ :** ఉండల మండుతున్నాయి, ఉష్ణోగ్రతలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి, అయినప్పటికీ రైతు కష్టాన్ని దగ్గరుండి తెలుసుకోవాలనే తపనతో మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, నియోజకవర్గ వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ రైతులకు భరోసా కల్పిస్తున్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా రైతుల పక్షాన నిలబడటమే తన బాద్యత అన్నట్టుగా గ్రామ గ్రామానికి తిరుగుతూ రైతులతో మాట్లాడుతున్నారు. నిర్మల్ నియోజకవర్గంలోని పలు కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అక్కడ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోళ్ళలో ఎక్కడా ఆలస్యం జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు. వర్షాలు పడక ముందే ప్రతీ గింజ కొనుగోలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కుప్పల మధయ రైతులతో కలిసి తిరుగుతూ వారి ఇబ్బందులను విన్న ఆయన, రైతులు ఏలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, ప్రభుత్వం ధాన్యం పూర్తిగా కొనుగోలు చేయాల్సిందే అని ధైర్యం చెప్పారు. రైతు కష్టానికి న్యాయం జరగాలని, కొనుగోలు ప్రక్రియలో ఏలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని అధికారులకు తెలిపారు. కొన్ని కేంద్రాల్లో తూకం, రవాణా, హమాలి వంటి సమస్యలు ఉన్నాయని రైతులు వివరించగా వాని వెంటనే పరిష్కరించాలని అధికార యంత్రాంగానికి సూచించారు. రైతులు రోజుల తరబడి కేంద్రాల వద్ద వేచి ఉండే పరిస్థితి రాకూడదని అన్నారు. కొనుగోళ్ళలో వేగం పెంచి రైతులకు ఊరట కల్పించాలని సూచించారు. అధికారంలో ఉన్న పదేళ్ళ కాలంలో రైతులకు ఇబ్బందులు లేకుండా ముందస్తు ప్రణాళికలతో కొనుగోలు వ్యవస్థను అమలు చేసిన నాయకుడిగా అల్లోల ఇంద్రకరణ్ రెడ్డికి ప్రత్యేక గుర్తింపు ఉందని రైతులు గుర్తు చేస్తున్నారు. ఇప్పుడు అధికారంలో లేకున్నా అదే భాద్యతతో రైతుల వద్దకు రావడం తమకు ధైర్యాన్నిస్తోందని పలువురు పేర్కొన్నారు. మండుటెండలను సైతం లెక్క చేయకుండా కొనుగోలు కేంద్రాలకు వస్తూ రైతుల సమస్యలను తెలుసుకుంటున్న అల్లోలపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పదవీ లేకపోయినా రైతుల కోసం తిరుగుతున్న నాయకుడు మా మధ్య ఉండటం ఆనందంగా ఉంది, అంటూ పలువురు రైతులు అభిప్రాయపడ్డారు. రైతుల పట్ల ఆయన చూపుతున్న చొరవతో కొనుగోలు కేంద్రాల వద్ద అధికార యంత్రాంగం కూడా అప్రమత్తమైందని స్థానికులు చెబుతున్నారు. వర్షాలు కురిసేలోపు ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలన్నా లక్ష్యంతో అల్లోల చేస్తున్న పర్యటనలు రైతులో కొత్త నమ్మకాన్ని నింపుతున్నాయి.

# కొనుగోలు కేంద్రాల్లో కష్టాల క్యూలు

**ప్రజాపక్షం / నిర్మల్ :** నిర్మల్ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల దుస్థితి రోజు రోజుకూ ఆందోళనకరంగా మారుతోంది. పంటను ప్రభుత్వానికి విక్రయించేందుకు ఆశగా కేంద్రాలకు చేరుకుంటున్న అన్నదాతలు, టోకెన్ల కోసం తెల్లవారుజాము నుంచే బారులు తీరుతున్నారు. అయితే గంటల తరబడి ఎండలో నిలబడలేని పరిస్థితుల్లో రైతులు తమ వంతు కోల్పోకుండా ఉండేందుకు చెప్పులు, ప్లాస్టిక్ కవర్లు, సంచులు, ఇటుకలను వరుసగా పెట్టి సమీపంలోని చెట్ల నీడలో వేచి ఉండటం కొనుగోలు కేంద్రాల వద్ద కనిపిస్తున్న సాధారణ దృశ్యంగా మారింది. ఉదయం నుంచే కేంద్రాలకు చేరుకున్న రైతులకు సిబ్బంది ఎప్పుడు వస్తారో, టోకెన్లు ఎప్పుడు ఇస్తారో స్పష్టత లేకపోవడంతో తీవ్ర అసహనం వ్యక్తమవుతుఓంది. కొనుగోలు ప్రక్రియలో నెలకొన్న గందరగోళంతో రైతులు గంటల తరబడి కేంద్రాల వద్దే నిరీక్షించాల్సి వస్తోంది. ఇప్పటికే పంట సాగులో పెట్టుబడులతో నలిగిపోయిన రైతులకు ఈ పరిస్థితి మరింత భారంగా మారింది. మరోవైపు జిల్లా వ్యాప్తంగా అనేక కొనుగోలు కేంద్రాల్లో వడ్ల కుప్పలు రోజుల తరబడి అలాగే ఉండిపోతున్నాయి. లారీలు సకాలంలో అందుబాటులోకి రాకపోవడంతో ధాన్యం తరలింపులో తీవ్ర జాప్యం నెలకొంది. వర్షాలు పడితే పంట తడిసిపోతుందన్న భయంతో రైతులు తార్పలిన్లు అద్దెకు తెచ్చుకుని ధాన్యాన్ని కాపాడుకోవాల్సి వస్తోంది. ప్రతీ రోజు అద్దెల రూపంలో అదనపు ఖర్చులు భరించాల్సి రావడంతో రైతన్నల జేబుపై మరింత భారం పడుతోంది. పంట పండించడం ఒక కష్టం అయితే, కొనుగోలు కేంద్రాల వద్ద దానిని అమ్ముకునే వరకు మరో యుద్ధమే ఎదురవుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టోకెన్ వ్యవస్థలో అస్తవ్యస్థ సిబ్బంది కొరత, లారీల కొరత కారణంగా జిల్లాలోని కొనుగోలు కేంద్రాల వద్ద పరిస్థితి అస్తవ్యస్తంగా మారిందని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొనుగోళ్ళను వేగవంతం చేయాలని, కేంద్రాల వద్ద తగిన సిబ్బంది, లారీలను ఏర్పాటు చేసి రైతుల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపాలని అన్నదాతలు డిమాండ్ చేస్తున్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**ప్రజాపక్షం / బోథ్ :** బోథ్ మండల కేంద్రానికి చెందిన మేడిపల్లి లక్ష్మీకి మంజూరైన రూ.3 1500 విలువ గల ముఖ్యమంత్రి సహా య నిధి చెక్కును సోమవారం టి.ఆర్.ఎస్. నాయకులు అందజేశారు. ఎం.ఎల్.ఏ. అనీల్ జాదవ్ ఆదేశాల మేరకు బాది తురాలుకు ఈ ఆర్థిక సహాయం అందిచిన ట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.ఆర్.ఎస్. మండల జనరల్ సెక్రెటరీ ఎలుక రాజు, మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, దేవె ందర్, బి.ఆర్.ఎస్. యూత్ ప్రెసిడెంట్ మెడ్చెల ప్రవీణ్ పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

కలెక్టర్ భవేశ్ మిశ్రా



**ప్రజాపక్షం /నిర్మల్ టౌన్:** ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన పిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందిచాలని అధికారులను సూచించారు. మండలాల వారిగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్యా, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబందించి దరఖాస్తులను కలెక్టర్‌కు సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, బి.వెంకటేశ్వర్లు కిషోర్‌కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీ, రత్నకళ్యాణి వివిధ శాఖ అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ఉద్యోగి కుటుంబానికి రూ.కోటి ఎస్.బి.ఐ. ఇన్సూరెన్స్ క్లెయిమ్ చెక్కు అందజేత



**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** ప్రజాపక్షం రోడ్డు ప్రమాదంలో మరణించిన రైల్వే ఉద్యోగి కుటుంబానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్పోరేట్ శాలరీ ప్యాకేజీ కింద రూ. ఒక కోటి రూపాయల ఇన్సూరెన్స్ క్లెయిమ్ చెక్కును సోమవారం నిర్మల్ పట్టణంలోని ఎం.ఎస్.ఎం.ఈ. బ్రాంచిలో అందజేశారు. రైల్వే శాఖలో పనిచేస్తున్న దేవత రాజేందర్ గత నెల ఏప్రిల్ 24న చించోలి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాధంలో దుర్మరణం పాలయ్యారు. ఆయనకు ఎస్.బి.ఐ.లో శాలరీ అకౌంట్ ఉండటంతో ఏలాంటి అదనపు ప్రీమియం చెల్లించకుండానే లబ్ధిదారులకు లభించే ఈ భారీ ఇన్సూరెన్స్ క్లెయిమ్ మొత్తాన్ని మృతుడి తండ్రి నామినీ అయిన దేవత ప్రేమ్ సాగర్‌కు ముఖ్య అతిథిగా విచ్చేసిన నిర్మల్ డి.ఎస్.పి. శ్రీ శ్రీనివాస్ చేతల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా డీ.ఎస్.పి. శ్రీనివాస్ మరియు బ్యాంక్ అధికారులు మాట్లాడుతూ, విపత్కర పరిస్థితుల్లో రోడ్డు ప్రమాదాల బారి పడి ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగుల కుటుంబాలకు ఎస్బీ శాలరీ ప్యాకేజి ఇన్సూరెన్స్ ఎంతో పెద్ద ఆర్థిక భరోసాగా నిలుస్తుందన్నారు. రూపాయి కూడా ప్రీమియం కట్టకుండా ఇంత పెద్ద మొత్తాన్ని సకాలంలో బాదితులకు చేర్చడం అభినందనీయమన్నారు. ప్రస్తుత కాలంలో ప్రతీ ఒక్కరికి ఇన్సూరెన్స్ ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ సమన్నయ్య, ఎస్.బి.ఐ. ఆదిలాబాద్ రీజినల్ మేనేజర్, ఆర్.బి.ఓ. రంజాన్ కుమార్, ఎల్.డి.ఎం. శ్రీ.బి. రాం గోపాల్, చీఫ్ మేనేజర్, శ్రీ అశోక్ కుమార్ ఎస్బీబై స్టాఫ్ యూనియన్ ఏజీఎస్ శ్రీనివాస్ మరియు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాల చోరీ కేసు ఛేదించిన భైంసా టౌన్ పోలీసులు

**ప్రజాపక్షం / భైంసా:** భైంసా పట్టణంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన ద్విచక్ర వాహనాల చోరీ కేసును భైంసా టౌన్ పోలీసులు విజయవంతంగా ఛేదించినట్లు తెలిపారు. తేదీ 21.05.2026న భైంసా పట్టణంలోని ఆటోనగర్ ప్రాంతంలో రెండు వేర్వేరు ప్రదేశాలలో పార్క్ చేసిన రెండు మోటార్ సైకిళ్ళు గుర్తు తెలియని వ్యక్తులచే చోరి చేయబడినవి. బాధితుల ఫిర్యాదుల మేరకు భైంసా టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేసి వెంటనే ధర్యాప్తు ప్రారంభించడమైనది. ధర్యాప్తు సందర్భంగా పోలీసులు సిసి కెమేరాల పుటేజీలు,సాంకేతిక ఆధారాలు, అనుమానితుల కదలికలను విశ్లేషిస్తూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో భైంసా పట్టణ పరిధిలో నిర్వహించిన వాహన తనిఖీల సమయంలో ఒక వ్యక్తి అనుమానాస్పదంగా సంచరిస్తుండగా అదుపులోకి తీసుకొని విచారించగా, పై రెండు మోటార్ సైకిళ్ళను చోరీ చేసినట్లు ఒప్పుకున్నాడు. అరెస్ట్ చేయబడిన నిందితుడి పేరు గుండేవాడ్ రాజు, తండ్రి లక్ష్మ ణ్, నివాసం బుర్బుషం గ్రామం, బోకార్ తాలూకా, నాందేడ్ జిల్లా, మహారాష్ట్ర అని గుర్తించడమైంది. విచారణలో నిందితుడు మద్యం అలవాటుకు బానిస కావడం, మద్యం సేవనానికి డబ్బుల అవసరం ఒడడం, కుటుంబ సమస్యల కారణంగా ఈ నేరాలకు పాల్పడినట్లు వెల్లడించినాడు. అదే విధంగా ఇటీవల ఆదిలాబాద్ ప్రాంతంలో కూడా మోటార్ సైకిల్ చోరీ ప్రయత్నం చేసి, ఆదిలాబాద్ పోలీసులచే అరెస్ట్ చేయబడి కేసు నమోదు అయినట్లు తెలిసినది. అయినప్పటికీ తిరిగి భైంసా పట్టణంలో ఇదే తరహా నేరాలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది. నిందితుడి వద్ద విలువ సుమారు. రూ. 160000 గా అంచనా వేయబడినది. ఈ కేసును త్వరితగతిన చేదించిన భైంసా టౌన్ SHO టీ, సాయికుమార్, ఎస్.ఐ. నవనీత్‌రెడ్డి పిసీలు ప్రమోద్ కుమార్, జైవంత్ రావు, వెంకటరమణ, బాలాజీ ఇతర సిబ్బందిని అభినందిస్తున్నారు. ఎస్పీ జానకీ షర్మిల ఐపీఎస్ ప్రజలకు మీడియా ముఖంగా తెలియజేయమనగా ప్రజలు తమ వాహనాలను భద్రత కలిగిన ప్రదేశాల్లో పార్కు చేయాలని వాహనాలనుఏ సురక్షి త లాకింగ్ వ్యవస్థను ఉపయోగించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.

# ఐకెపి విఓఎల వినూత్న నిరసన



**ప్రజాపక్షం / తానూర్ :** సర్ఫ్ ఉద్యోగులను గుర్తించి కనీస వేతనం 26 వేలు చెల్లించాలని, 58 జీవోని సవరించాలని, అర్హులైన వివోఏలకు సిసిలుగా పదోన్నతి, కల్పించాలని, మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న ఐకెపి వివోఏ ఉద్యోగుల నిరవధిక సమ్మె సోమవారానికి మూడో రోజుకు చేరుకుంది. పువ్వులు పెట్టుకొని తమ న్యాయమైన డిమాండ్లను జూన్ 2వ తేదీలోగా సమస్యలను పరిష్కరించాలని, లేదంటే, రా ష్ట్ర వ్యాప్తంగా ఐకెపి వివోఏల ఆందోళనలు తీవ్రం చేస్తామని హెచ్చరించారు. ఈ ముత్యం, శి వరాం, దిగాంబర్, మహిళా వివోఏలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయిలో బలోపేతం చేయాలి

**ప్రజాపక్షం / ఖానాపూర్ :** ఖానాపూర్ శాసనసభ్యులు నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగిలి శంకర్ ఆధ్వర్యంలో సోమవారం రోజున బాదన్‌కుర్తి గ్రామంలో బూత్ లెవెల్ కమిటీల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత పటిష్టం చేయడంలో బూత్ కమిటీల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతీ కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. గ్రామాల్లో ప్రజల సమస్యలను గుర్తించి పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్ళాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని పిలపునిచ్చారు. అలాగే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావడానికి ప్రతి బూత్‌లో సమర్థవంతమైన కమిటీలు పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు. యువత పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ఆత్మకమిటీ చైర్మెన్ తోట సత్యం, సర్పంచుల మండల ఫోరం అధ్యక్షులు రాజేందర్ నాయక్, తర్లపాడు సర్పంచ్ పోలంపల్లి సచిన్, బాదన్‌కుర్తి మాజీ ఎంపిటిసి గుడాల రాజన్న, పి.ఎ.సి.ఎస్. బాలసంకుల రాజేందర్, బాదన్‌కుర్తి గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సాగర్ ఆత్మ కమిటీ యూత్ అధ్యక్షులు హరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీలుగ విత్తనాల పంపిణీ



**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయంలో సోమవారం పిఎసిఎస్ అధ్యక్షులు బద్దం అశోక్ రెడ్డి, మోర్తాడ్ మండల వ్యవసాయ శాఖ అధికారి హరీష్ రావు జీలుగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ విత్తనాలు 30కిలోల బస్తాను ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేస్తుందని, 30కిలోల జిలుగ విత్తనాల ధర 245.50పైసలు అని అన్నారు. మోర్తాడ్ మండల కేంద్రంతో పాటు మండలంలోని శెట్పల్లి, గ్రామంలోని పిఎసిఎస్ నందు కూడా సోమవారం జిలుగ విత్తనాలను పంపిణీ చేసినట్లు ఏఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ పిఎసిఎస్ ఉపాధ్యక్షుడు దడివే నవీన్, బి.మహిపాల్, బైతబాల మల్లేష్, లక్ష్మ ణ్, పిఎసిఎస్ కార్యదర్శి కాశీరాం, రైతులు, సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఫొటో:

## శిక్షణ శిబిరం ముగింపు

**ప్రజాపక్షం/ కోటగిరి:** పిఎంశ్రీ పోతంగల్ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం సోమవారం నిర్వహించామన్నారు. వేసవి శిక్షణ శిబిరంలో ప్రత్యేక శ్రద్ధ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశామన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ శంకర్ మాట్లాడుతూ వెనుకబడిన విద్యార్థులకు శిబిరాలు ఎంతో ప్రాముఖ్యత కలిగిస్తాయని, శిబిరాలలో చెప్పిన అంశాల ద్వారా విద్యార్థులు పురోగతి సాధిస్తారని, వేసవి దృష్ట్యా బయట తిరగకుండా ప్రభుత్వం శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. శిక్షణ శిబిరంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బోధించిన ఉపాధ్యాయులను అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో పోతంగల్ హెచ్ఎం సాయిలు, సర్పంచ్ కల్లూరు సంధ్య, ఎపీసీ చైర్మన్ అనురాధ, మాజీ ఎంపీపీ పవన్, మాజీ సర్పంచ్ గంట్ల విఠల్, గ్రామస్తులు, ఉపాధ్యాయులు రామారావు, హన్మాండ్లు పాల్గొన్నారు.

## కొయ్యకాళ్లు కాల్చవద్దు

**ప్రజాపక్షం/పిట్లం:** రైతులు పంటల సాగు అనంతరం గడ్డి కట్టలు, జొన్న చొప్పను కాల్చరాదని పిట్లం మండల వ్యవసాయశాఖ అధికారి వినోద్ అన్నారు. ఈ మేరకు ఆయన రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ పంటల సాగు అనంతరం భూమిని కాల్చడం వలన పర్యావరణం నాశనమవడంతో పాటు పంటపొలంలో రైతులకు, పంట సాగుకు ఉపయోగపడే సూక్ష జీవులు నశించిపోతాయని, ముఖ్యమైన పోషకాలు ఆవిరైపోతున్నాయని తెలిపారు. దీని ద్వారా భూమి తన సహజత్వాన్ని కోల్పోతుందని, తీవ్రమైన గాలి కాలుష్యం ఏర్పడి మానవ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. మంటలు అదుపుతప్పినప్పుడు భారీ ప్రాణనష్టం, ఆస్తినష్టం జరిగే ప్రమాదం సైతం లేకపోలేదన్నారు. దీనికి బదులుగా ట్రాక్టర్ల సహాయంతో పంట వ్యర్థాలను పొలంలోనే కలియదున్నాలని, వేస్ట్ డీ కంపోజర్ వాడడం వల్ల సూక్ష్మ జీవులు నేల సారాన్ని పెంచడంతో పాటు పంట వ్యర్థాలు 20 నుండి 35 రోజుల్లో కుళ్లిపోయి నేలకు మరింత ఉపకరిస్తుందన్నారు.

# వాతావరణ పరిస్థితులకనుగుణంగా పంటల సాగు

### రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి




**ప్రజాపక్షం/నిజామాబాద్ :** వాతావరణ పరిస్థితులకనుగుణంగా వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తల సూచనల మేరకు మేలైన పంటలు సాగు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి రైతులకు పిలుపునిచ్చారు. ఖరీఫ్ సీజన్‌ను పురస్కరించుకుని సోమవారం సమీకృత జిల్లా కార్యాలయంలో కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి ఖరీఫ్ సీజన్‌కు సరిపడా ఎరువులు, విత్తనాల పంపిణీపై చర్చించి మాట్లాడారు. ఈసారి నిల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తాయని వాతావరణ శాఖ సూచనలు చేసినందున, తక్కువ నీటి వినియోగం అవసరమయ్యే స్వల్పకాలిక పంటలను సాగు చేయాలని రైతులను కోరారు. కేవలం వరి పంటకే పరిమితం కాకుండా జొన్న, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు వంటి పంటలను సాగు చేయాలని హితవు పలికారు. అధిక దిగుబడినందించే నాణ్యమైన విత్తనాలను వినియోగించాలని, మేల్ సీడ్‌ను వాడవద్దని సూచించారు. అలాగే వరి కొనుగోళ్లు త్వరగా పూర్తవుతాయని తెలిపారు.

**యువత కోసం ప్రత్యేకంగా శిక్షణ తరగతులు :** యువత విరివిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా జిల్లా కేంద్రంలోని న్యాక్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి సోమవారం తెలిపారు. సమీక్షా సమావేశంలో తాహెర్‌బిన్ హందాన్, గడుగు గంగాధర్, మానాల మోహన్‌రెడ్డి, కవితారెడ్డి అధికారులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడికి జీవిత కారాగార శిక్ష

### పోలీసు కమిషనర్ వివరాలు వెల్లడి



**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** హత్య కేసులో నిందితుడికి జీవిత కారాగార శిక్ష విధిస్తూ మెండోరా పోలీసు స్టేషన్ పరిదిలో జరిగిన హత్య కేసులో నిందితుడికి ఎస్‌సి / ఎస్‌టి ప్రత్యేక కోర్టు జీవిత కారాగార శిక్ష విదిస్తూ నిజామాబాద్ ఎస్‌సి /ఎస్‌టి ప్రత్యేక కోర్టు రెండవ అడిషనల్ సెషన్ జడ్జ్ ఎస్. నారాయణ తీర్పు వెలువరించారు. ఇందుకు సంబంధించిన కేసు వివరాల్లోకి వెళితే... మెండోరా మండలంలోని బుసపూర్ గ్రామానికి చెందిన ఫిర్యాదిదారు సుద్ద లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు, 27.08.2021 ఉదయం సుమారు 5 గంటల సమయంలో బుసపూర్ బస్టాండ్ సమీపంలోని హోటల్ వద్ద మృతుడు సుద్ద లింగన్న టి తాగుతు ఉండగా ఘటన చోటుచేసుకుంది. అదే సమయంలో నిందితుడు సోమ నవీన్ గురడికాపు, బొర్రయ్య మోటార్ సైకిల్‌కు నిప్పు పెట్టగా, దీనిపై లింగన్న, బొర్రయ్య ప్రశ్నించగా వారిపై ఆగ్రహం వ్యక్తం చేసిన నిందితుడు చంపేస్తాను అంటు బెదిరించి అక్కడినుండి వెళ్ళి గొడ్డలి, కొంకి తీసుకొచ్చి లింగన్నపై దాడిచేశాడు. దాడిలో లింగన్న తీవ్ర రక్త గాయాలకు గురికాగా, వెంటనే నిజామాబాధ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. చికిత్స పొందుతూ లింగన్న మృతి చెందాడు. ఈ ఘటనపై మెండోరా పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు సమగ్ర దర్యాప్తు చేసి సాక్ష్యాధారాలను కోర్టులో సమర్పించగా ఎస్‌సి / ఎస్‌టి ప్రత్యేక కోర్టు రెండవ అడిషనల్ సెషన్ జడ్జ్ ఎస్. నారాయణ విచారణ అనంతరం నిందితుడు సోమ నవీన్ అలియాస్ నవీన్‌రెడ్డి గురడికాపుపై అభియోగాలు రుజువైనట్లు నిర్ధారించి జీవిత కారాగార శిక్షతో పాటు రూ. 2 వేలు జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్ దయాకర్ గౌడ్, మొదటి ఐఓకె శ్రీధర్ రెడ్డి, మెండోరా ఎస్ఐ, రెండవ ఐఓ వి. రఘు (అప్పటి ఎసిపి ఆర్మూర్), జె. సుహాసిని జాదవ్ ఎస్ఐ ప్రస్తుత మెండోరా పోలీసుస్టేషన్, లైసెన్ ఆఫీసర్ టి. గోవిందు, కో డ్యూటి ఆఫీసర్ ఎస్. రాజు, కానిస్టేబుళ్లు బి. సాగర్ , బి. విక్రమ్‌ను నిజామాబాద్ పోలీసు కమిషనర్ పి. సాయి చైతన్య ప్రశంసించారు.

# జాన్కంపేట్‌లో కిరాణ దుకాణంలో చోరీ

### దొంగను పట్టుకొని పోలీసులకు అప్పగించిన గ్రామస్తులు

**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామంలో పట్టపగలే చోరీకి యత్నించిన ఓ వ్యక్తిని గ్రామస్తులు చాకచక్యంగా పట్టుకొని పోలీసులకు అప్పగించారు. కిరాణ దుకాణం కౌంటర్ నుంచి నగదు ఎత్తుకెళ్తున్న నిందితుడిని వెంబడించి పట్టుకోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఊట్‌పల్లికి చెందిన ఓ వ్యక్తి జాన్కంపేట్‌లోని ఒక కిరాణ దుకాణానికి సరుకులు కొనేందుకు వచ్చాడు. దుకాణదారుడు పక్కనే ఉన్న మరో వ్యక్తితో మాటల్లో నిమగ్నమై ఉండటాన్ని గమనించిన నిందితుడు, మెల్లగా కౌంటర్‌లోని రూ. 16వేలు నగదును తస్కరించాడు. నగదు తీసుకొని వెళ్తున్న వ్యక్తి ప్రవర్తనపై అనుమానం వచ్చిన యజమాని, అతడిని నిలదీసి వివరాలు అడగగా, నిందితుడు ఒక్కసారిగా అక్కడి నుంచి పరుగు లంకించుకున్నాడు. దీంతో అప్రమత్తమైన దుకాణదారుడు కేకలు వేయగా, అటుగా వెళ్తున్న గ్రామస్తులు నిందితుడిని వెంబడించి పట్టుకున్నారు.

## అంగన్‌వాడీ భవనం ప్రారంభం



**ప్రజాపక్షం/పిట్లం:** జుక్కల్ మండలంలోని నాగల్‌గావ్ గ్రామంలో నూతనంగా నిర్మాణం పూర్తిచేసుకున్న అంగన్‌వాడీ భవనాన్ని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు సోమవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల ఆరోగ్యం పోషకాహారం, విద్యాభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాలే కీలకం అన్నారు. చిన్నారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిదులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోగోట్టుకున్న సెల్ ఫోన్ అందజేత




**ప్రజాపక్షం / కొత్త-పల్లి :** కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ గ్రామంలో బావండ్ల మౌనిక తన సెల్ ఫోన్ పోగొట్టుకొనగా కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులు సీఈఐఆర్ టెక్నాలజీ సహాయంతో పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను ట్రేస్ చేసి వరంగల్ లో పట్టుకున్నారు. ఫోన్ యజమాని అయిన బావండ్ల మౌనికకు సిఐ ఏ.నిరంజన్ రెడ్డి సెల్ ఫోన్ అందజేశారు. సెల్ ఫోన్ ట్రేస్ చేయడంలో కృషి చేసిన టెక్ టీం కానిస్టేబుల్ చిట్యాల రాంసాయి, బానోత్ రేనాలను సీఐ నిరంజన్ రెడ్డి అభినందించారు.

# ప్రజావాణికి 177 ఫిర్యాదులు



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ప్రజావాణికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరంచాలని అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 177 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లు కిరణ్‌కుమార్, భుజంగరావులతో పాటు ఆర్మూర్ సబ్‌కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, డీఆర్‌ఓ గీత, జడ్పీ సీఈఓ సాయగౌడ్, డీపీఓ శ్రీనివాస్‌రావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు అధికారులను ఆదేశించారు.

## రెండు నెలలుగా గొంతు తడుపుతున్న టిఎన్‌జిఒ



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** జిల్లా మారుమూల ప్రాంతాల ప్రజలు సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వస్తుంటారు. హీట్‌వేవ్స్ అధికమవ్వటం ప్రజలు బయటకు వెళ్లవద్దని హెచ్చరికలు జారీ చేస్తున్న ఈ సమయంలో భానుడి ప్రతాపానికి గొంతు ఎండిపోతున్న సమస్యలతో సతమతమవుతూ కలెక్టరేట్‌కు వచ్చే ఫిర్యాదుదారులకు టీఎన్‌జీఓ గొంతు తడుపుతుంది. టీఎన్‌జీఓ ఎంప్లాయిస్ జిల్లా జెఎసి చైర్మన్, జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్‌కుమార్, కార్యదర్శి నేతికుంట శేఖర్, కార్యాలయ ఆవరణలో వేసవికాలం దృష్ట్యా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి విచ్చేసే ఉద్యోగులు, ప్రజావాణిక వచ్చే ఫిర్యాదుదారుల దాహార్తిని తీర్చుటకు ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా జిల్లా ప్రజలకు చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు.

## మండుతున్న ఎండలు.. రాలిపోతున్న వృద్ధులు

**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండలంలో అయిలాపూర్ గ్రామంలో ఎండ వేడిమికి వృద్ధులు రాలిపోతున్నారు. ఒకే రోజు ముగ్గురు అసువులు బాసారు. గ్రామంలోని చిక్కేలా వెంకుబాయి, బల్గం లక్ష్మి ఎండవేడిమికి తట్టుకోలేక ప్రాణాలు వదిలారు. మరో మహిళ ప్రాణాలు బాగాలేక సోమవారం చనిపోయారు. రోజురోజుకు పెరుగుతున్న ఎండ వేడిమికి తట్టుకోలేక ప్రాణాలు వదిలారు. గతనెల రోజులుగా ఈ తంతు కొనసాగుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరం.

## ఎడపల్లిలో విఒఎల నిరవధిక సమ్మె

**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయం ముందు తెలంగాణ వీఓఏ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం నుంచి నిరవధిక సమ్మె ప్రారంభమైంది. తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ వీఓఏలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వీఓఏ లకు కనీస వేతనం ఇరవై ఆరు వేల రూపాయాల ఇవ్వాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి మానవ వనరుల విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేరే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. ఈ నిరసనలో మండలంలో వీఓఏ లు పాల్గొని ప్రభుత్వానికి పెద్ద ఎత్తున వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## నామినేటెడ్ పదవుల్లో ముదిరాజులకు స్థానం

ప్రజాపక్షం /మల్లాపూర్ : మండలంలో ఉన్న నాలుగు సొసైటీ లలో ప్రభుత్వం నియమించే నామినేటెడ్ చైర్మన్ డైరెక్టర్ల పదవుల్లో ముదిరాజులకు సమోచిత స్థానం కల్పించాలని మండల ముదిరాజ్ సంఘం మండలాధ్యక్షుడు భూస పెద్దిరాజం అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ మండల వ్యాప్తం గా అధిక సంఖ్యలో ఉన్న ముదిరాజులకు నామినేటెడ్ పదవులు కేటాయించడం ద్వారా ముదిరాజులు రాజకీయాల్లో రాణిస్తారన్నా రు.ఈ విషయమై నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నరసింగారావు ను కలిసి విన్నవిస్తామన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరిన ఇంటికల

ప్రజాపక్షం /కొడిమ్యాల : కొడిమ్యాల మండల కేంద్రంలో ఏదెల్లి రాజయ్య కాంతవ్వ ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ ఇళ్లలో భాగంగా నిర్మించుకున్నారు అట్టి ఇంటి గృహప్రవేశం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా అయనమాట్లాడుతూ కాంగ్రెస్ హయంలో గుడిసెలు లేని గ్రామాలుగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దడం ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామని రాబోవు రోజుల్లో మరిన్ని ఇండ్లు ఇళ్ళు లేని నిరుపేదలకు అందిస్తామని తెలిపారు లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందించారు ఈ కార్యక్రమంలో కొడిమ్యాల గ్రామ సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, ఉపసర్పంచ్ గుర్రం నర్సయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కొండూరి రాజేష్, ప్యాక్స్ చైర్మన్ మెన్నేని రాజనర్సింగరావు, గోగురి మహిపాల్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచ్లు కడారి మల్లేశం,నేరెళ్ల మహేష్, గంగవ్వ,నాయకులు పర్లపల్లి ప్రసాద్,మ్యాకల మల్లేశం,వినోద్ రెడ్డి,లింగాల అజయ్,కొత్తూరి సతీష్,రంజిత్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశం



ప్రజాపక్షం /మెట్‌పల్లి : మెట్‌పల్లి పురపాలక సంఘ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మైలారపు లింబాద్రి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మొత్తం 29 అంశాలను ప్రవేశపెట్టగా, వాటికి కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు.ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ, పట్టణంలోని అన్ని వార్డుల్లో అవసరమైన ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులను తక్షణమే చేపట్టాలని కోరారు. దీని పై చైర్‌పర్సన్ స్పందిస్తూ, దశలవారీగా సీసీ రోడ్ల నిర్మాణ కార్యక్రమాలను అమలు చేస్తామని తెలిపారు.సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, మున్సిపల్ కమిషనర్ డి.శ్రీనివాస్ గౌడ్,డీఈఈ నాగేశ్వరరావు, మేనేజర్ వెంకటలక్ష్మి, టీపీఓ రాజేంద్రప్రసాద్, ఆర్వో మిర్జా అజ్మతుల్లా బేగ్,జేవోట్ రమేష్, ఇన్చార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ రాజ్‌కుమార్, కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎండల్లోనూ బ్లూ కోల్టు సిబ్బంది సేవలు ప్రశంసనీయం

### ఎస్‌పి జానకీ షర్మిల



ప్రజాపక్షం / నిర్మల్ : తీవ్రమైన ఎండలను సైతం లెక్కచేయకుండా ప్రజల భద్రత కోసం నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్న బ్లూ కోల్టు సిబ్బంది పనితీరు ప్రశంసనీయమని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల , ఐపిఎస్ అన్నారు. డయల్ 100 ద్వారా సమాచారం వచ్చిన వెంటనే సిబ్బంది వేగంగా స్పందిస్తూ సంఘటన స్థలానికి చేరుకుని ప్రజలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు. అయితే విధులతో పాటు సిబ్బంది తమ ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని తగినన్ని నీళ్ళు మజ్జిగ వెంట తెచ్చుకుంటూ తగిన జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ సూచించారు.

**గ్రీవెన్స్ డే ద్వారా ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం**

బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల నుండి ఎస్పీ డా.జి.జానకీ షర్మిల స్వయంగా ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం వారి ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేస్తూ, బాధితులకు చట్ట ప్రకారం సత్వర న్యాయం చేయాలని ఆదేశించారు. స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించి నమ్మకం కలిగించాలని, గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతీ అర్జీపై ఫాలోఆఫ్ చర్యలు ఉంటాయని ఎస్పీ స్పష్టం చేశారు.

## మిల్లర్లు ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలి

### కలెక్టర్ కె. హరిత



ప్రజాపక్షం /ఆసిఫాబాద్: రైస్ మిల్లర్లు యాసంగి వరి ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె హరిత ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల పాలనాధికారి చాంబర్లో రైస్ మిల్లర్లు, వాహనాల కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి నిబంధనల ప్రకారం కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు పంపించడం జరుగుతుందని, ఈ క్రమంలో మిల్లర్లు ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం దిగుమతి వేగవంతంగా చేయాలని, ఎక్కడా జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. హమాలీల కొరత లేకుండా స్థానికంగా ఉన్న వారిని వినియోగించుకోవాలని, ధాన్యం తరలింపులో వాహనాల కొరత లేకుండా సంబంధిత కాంట్రాక్టర్లు వాహనాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. కొనుగోలు కేంద్రంలో తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని, గోనె సంచుల కొరత లేకుండా చూడాలని పేర్కొన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, మిల్లర్లు పాల్గొన్నారు.

## ఉపరితల గనుల్లో ఎండ తీవ్రత నివారణకు ప్రత్యేక ఏర్పాట్లు

ప్రజాపక్షం/శ్రీరాంపూర్ : శ్రీరాంపూర్ ఏరియాలోని ఉపరితల గనులు, ఇతర సర్వీస్ విభాగాలలో విధులు నిర్వహించే ఉద్యోగుల కోసం ఎండ తీవ్రత నుంచి రక్షణ కల్పించేలా సింగరేణి యాజమాన్యం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. కోల్ బెల్ట్ ప్రాంతాల్లో సమ్మర్ ఎఫెక్ట్ ఎక్కువగా ఉన్న నేపథ్యంలో, సంస్థ నిర్దేశిత లక్ష్యసాధనకు ఉత్పత్తికి ఆటంకం కలగకుండా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో శ్రీరాంపూర్ ఉపరితల గని, ఇందారం ఓసిలలో ఈ రక్షణ చర్యలు చేపట్టారు. ఎండల ప్రభావం నేరుగా పడకుండా పెద్ద సంఖ్యలో చలవ పందిరులు, రెస్ట్ షెల్టర్లను రెట్టింపు చేశారు. ఈసారి జీఎం ప్రత్యేక చొరవతో దాదాపుగా 300కు పైగా తడకలతో పందిరులు సిద్ధం చేశారు. ప్రతీ చలవ పందిరిలో రంజన్లు ఏర్పాటు చేసి చల్లటి త్రాగునీటిని అందుబాటులో ఉంచారు. రేకుల షెడ్లపైన తుంగ కప్పి ఉష్ణోగ్రత తీవ్రత తగ్గించేలా చర్యలు తీసుకున్నారు. బ్లాస్టింగ్ ప్రదేశాలలో పనిచేసేవారి కోసం తాత్కాలిక టెంట్లు ఏర్పాటు చేశారు. వేసవి ప్రారంభం నుంచే ఉద్యోగులకు మజ్జిగ ప్యాకెట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేస్తున్నారు. భారీ యంత్రాలపై నీటిని స్ప్రే చేయటం ద్వారా ఆపరేటర్లపై వేడి ప్రభావం పడకుండా నియంత్రిస్తున్నారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణి సంస్థకు ఉత్పత్తి ఎంత ముఖ్యమో ఉద్యోగుల రక్షణ కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. విపరీతమైన ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఉద్యోగులకు ఇబ్బందులు తలెత్తకుండా 11 వేలకు పైగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచామని, ఎప్పటికప్పుడు స్ప్రింక్లర్లతో నీటిని స్ప్రే చేస్తున్నామని తెలిపారు. ఎవరైనా అస్వస్థతకు గురైతే వెంటనే ఆసుపత్రికి తరలించేలా ముందస్తు ఏర్పాట్లు చేశామని చెప్పారు. చైర్మ న్ ప్రత్యేక చొరవ, డైరెక్టర్ల సూచనలతో యాజమాన్యం చేపడుతున్న చర్యల కారణంగానే ఉపరితల గనుల ఉద్యోగుల హాజరు, ఉత్పత్తిపై ప్రభావం చూపడం లేదని స్పష్టం చేశా రు.

## కొఠారిలో సిఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన



ప్రజాపక్షం/కెరమెరి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూన్ 1న కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా కెరమెరి మండలం కొఠారి గ్రామాన్ని సందర్శించనున్నారని డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఇరుకుల మంగ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అబ్దుల్లాతో కలిసి గ్రామంలో పర్యటన ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. అనంతరం గ్రామస్తులు, మండల నాయకులతో సమావేశమై పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు. గ్రామంలోని కొలాం ఆదివాసీల కోసం ప్రభుత్వం నిర్మించిన 28 ఇందిరమ్మ ఇళ్లను ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారని ఆమె తెలిపారు. అలాగే కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్డులో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచులు, మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్‌పిఎం కార్మికుల దీక్షలకు పద్మశాలి సేవా సంఘం మద్దతు




ప్రజాపక్షం / కాగజ్ నగర్: కాగజ్ నగర్ పట్టణంలో సిర్పూర్ పేపర్ మిల్లు కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు పట్టణ పద్మశాలి సేవా సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం మిల్లు గేటు ముందు ఆరు రోజులుగా కొనసాగుతున్న దీక్షల్లో సోమవారం సంఘం నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. దీక్షలో కూర్చున్న గోలెం వెంకటేశం, ఏకే సింగ్, రాజేష్ యాదవ్, నరేందర్ గౌడ్, రాములు, శ్రీనివాస్, వెంకటేష్, పొన్న రమేష్‌లకు పూలమాలలు వేసి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పద్మశాలి సేవా సంఘం నాయకులు మాట్లాడుతూ మిల్లు యాజమాన్యం, కార్మిక శాఖ అధికారులు, తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించి స్థానిక కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయమైన కోరికలు నెరవేర్చకపోతే దీక్షలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గుల్లపల్లి నాగేశ్వరరావు, కోశాధికారి కొక్కుల మురళి, ప్రధాన కార్యదర్శి వడ్లాల వెంకన్న, ఉపాధ్యక్షులు నూతి సుదర్శన్, కొంపెల్లి సుదర్శన్ పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో మల్టీ డిపార్ట్‌మెంటల్ సమీక్ష సమావేశం



ప్రజాపక్షం/మందమర్రి : సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడమే ధ్యేయంగా మందమర్రి ఏరియా హాస్పిటల్ రామకృష్ణాపూర్‌లో సోమవారం మల్టీ డిపార్ట్‌మెంటల్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ మార్గదర్శకత్వంలో జరిగిన ఈ సమావేశంలో అధికారులు వైద్య సేవల నాణ్యత, రోగుల భద్రత, సిబ్బంది బాధ్యతలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణలో ఈ ఆసుపత్రి కీలక భూమిక పోషిస్తోందని పేర్కొన్నారు. వైద్యులు, నర్సింగ్ సిబ్బంది తమ అంకితభావంతో సేవలు దిస్తున్నారని ప్రశంసిస్తూ, రాబోయే రోజుల్లో ఆధునిక వైద్య సాంకేతికతను మరింతగా వినియోగించి సూపర్ స్పెషాలిటీ సేవలను విస్తరించాలని సూచించారు. సమావేశాల్లో వైద్య సేవల విస్తరణ, ఉత్పాదకత పెంపు, పరిశుభ్రమైన వాతావరణం, మందుల లభ్యత, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలపై సుదీర్ఘ చర్చ జరిపి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ సిహెచ్ అశోక్, డీజీఎం ఐఈడీ కిరణ్ కుమార్, ఏరియా హాస్పిటల్ డివైసీఎంఓ మధుకుమార్, ఐఈడీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్యామ్, వైద్య సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

## గర్భిణీ, బాలింతలకు ఆరోగ్య పరీక్షలు

ప్రజాపక్షం /మెట్‌పల్లి : మెట్‌పల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం , అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో గర్భిణీలు, బాలింతల కోసం ఆరోగ్య పరీక్షలు మరియు పోషకాహార అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.మండల వైద్యాధికారి డా. అంజిత్ రెడ్డి సమక్షంలో సీడీపీవో మన్నెమ్మ, అంగన్‌వాడీ సూపర్వైజర్ ప్రతిభ, అర్బన్ అంగన్‌వాడీ సిబ్బంది సహకారంతో కార్యక్రమం విజయవంతంగా జరిగింది.ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించి అవసరమైన వైద్య సలహాలు, పోషకాహార సూచనలు అందించారు. అలాగే పోషణ అభియాన్‌పై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లి, శిశు ఆరోగ్య పరిరక్షణలో సమతుల్య పోషకాహారం ప్రాముఖ్యతను అధికారులు వివరించారు.తక్కువ ఖర్చుతో అధిక పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను ఎలా తయారు చేసుకోవాలో ప్రదర్శించి వివరించారు. సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా కుటుంబ ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న మహిళలు ఆసక్తిగా పాల్గొని ఆరోగ్యం, పోషకాహారం మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన పొందారు.